www.quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY
తెలుగు దిన పత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 184 | మంగళవారం, మార్చి 26 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

**విలేకరులు కావలెను**

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476
క్విక్ టుడే తెలుగు దినపత్రిక

## ఘనంగా హోలీ
# సంబురాలు



**హైదరాబాద్,మార్చి25 క్విక్ టుడే :** తెలుగు రాష్ట్రాల్లో హోలీ సంబురాలు ఘనంగా జరుగుతున్నాయి. పిల్లల నుంచి పెద్దల వరకు రంగుల జడిలో తడిసిపోతున్నారు. యువతీ యువకులు రెయిన్స్ డాన్సులు చేస్తూ ఆకట్టుకున్నారు. ఇక రాజకీయ నాయకులు కూడా రంగులతో తడిసిపోయారు. ఇక హెూలీ పండుగను పురస్కరించుకుని తెలంగాణ ప్రజలందరికీ రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, ఆప్యాయత, సంతోషం, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే రంగుల పండుగను ప్రతి ఒక్కరూ ఎంతో ఆనందంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.సంప్రదాయ పద్ధతుల్లో సహజ రంగులను ఉపయోగించి హెూలీ పండుగను జరుపుకోవాలని సీఎం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కొత్త ప్రభుత్వంలో 'ప్రజా పాలన'లో సంక్షేమం, అభివృద్ధి ఫలాలు కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.సెలబ్రేషన్స్ లో భాగంగా సీఎం రేవంత్ మనవడితో కలిసి సరదాగా జరుపుకున్నారు. సంబురాల్లో సీఎం సతీమణి కూడా ఉన్నారు. ప్రస్తుతం రేవంత్ హెూలీ ఫొటోలు వైరల్ గా మారాయి.ప్రతినిత్యం అధికారిక కార్యక్రమాలు, రివ్యూలు, మీటింగ్స్ తో బిజీగా ఉండే ముఖ్యమంత్రి హెూలీ సంబురాలను ఇలా జరుపుకున్నారు. రంగులతోనే కాకుండా డీజే పాటలు, రెయిన్ డ్యాన్స్‌లతో ఎంజాయ్ చేస్తున్నారు. యువకులు, వృద్ధులు, పేదలు, ధనవంతులు అందరూ కలిసి పండుగ చేసుకుంటున్నారు. కాగా.. హెూలీ పండుగను పురస్కరించుకుని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లో ఈరోజు హెూలీ సంబురాల్లో పాల్గొన్నారు. ఉదయం ఇంటి వద్దకు పెద్ద ఎత్తున బీజేపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలివచ్చి బండి సంజయ్ పై రంగులు పూసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం సతీమణితో కలిసి హెూలీ సంబురాలు జరుపుకున్న బండి సంజయ్ కుమార్ అభిమానులు, కార్యకర్తలు, నాయకులకు రంగులు పూసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ద్విచక్ర వాహనంపై

మిగతా 3లో...

### ఆధార్ తరహాలో
# హెల్త్ డిజిటల్ కార్డులు

- వచ్చే జూలై నుంచి హెల్త్ ప్రొఫైల్
- సన్మాన కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్,మార్చి28 క్విక్ టుడే :** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆధార్ కార్డు తరహాలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతోంది. వచ్చే జులై నుంచి హెల్త్ ప్రొఫైల్ కార్డులను ఇస్తామని రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. హైదరాబాద్ లోని ఆర్టీసీ కళాభవన్‌లో మంథని వైదిక సంస్థ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్‌బాబుకు సత్కార్ సభ జరిగింది.ఈ సభలో మంత్రి శ్రీధర్‌బాబు కీలక ప్రకటన చేశారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం, ప్రజలు గర్వించేలా పనిచేస్తామన్నారు. ఆధార్ నెంబర్ తరహాలో ఒక్కో పౌరుడికి స్మార్ట్ కార్డు వంటి హెల్త్ ప్రొగ్రల్ కార్డు ఇస్తామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో

మిగతా 3లో...



### వచ్చే మూడు రోజులు
## మండే
# ఎండలు

**హైదరాబాద్,మార్చి25 క్విక్ టుడే :** మార్చి నెల మధ్యలోనే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. రెండుమూడు రోజుల క్రితం వరకు రాష్ట్రంలో అక్కడడక్కడ తేలిపాటి వర్షాలు కురవడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. అంతలోనే తెలంగాణ

మిగతా 3లో...

## 17 స్థానాలకు బిఆర్ఎస్
# ఎంపిక పూర్తి



**హైదరాబాద్,మార్చి25 క్విక్ టుడే :** లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ దూసుకెళ్తున్నది. అన్ని పార్టీల కన్నా ముందే ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇప్పటికే 16 స్థానాలకు అభ్యర్థులను ఖరాలు చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. తాజాగా హైదరాబాద్ లోక్‌సభ స్థానానికి కూడా అభ్యర్థిని ఖరారు చేశారు. హైదరాబాద్ నుంచి గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ను బరిలోకి దింపాలని నిర్ణయించారు. ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులను చర్చించిన తర్వాత కేసీఆర్ ఈ మేరకు ప్రకటించారు. దీంతో రాష్ట్రంలోని మొత్తం 17 పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్లయింది. ఎన్నికల్లోనైనా, పార్టీ నిర్మాణంలోనైనా సామాజిక సమతూకం పాటించేది బీఆర్ఎస్ పార్టీయేనని మరోసారి నిరూపితమైంది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ అన్ని వర్గాలకు అవకాశం కల్పించారు. బీసీలకు 6 పార్లమెంట్ స్థానాల్లో పోటీచేసే అవకాశాన్ని కల్పించారు. బీసీల్లోనూ మున్నూరుకాపులకు రెండు (జహీరాబాద్, నిజామాబాద్) పార్లమెంట్ స్థానాలు కేటాయించగా, చేవెళ్ల స్థానాన్ని ముదిరాజ్‌లకు, సికింద్రాబాద్‌ను గౌడ సామాజికవర్గానికి, భువనగిరి, హైదరాబాద్ స్థానాలను యాదవులకు కేటాయించారు. మహబూబ్‌నగర్, నల్లగొండ, మెదక్, మల్కాజిగిరి స్థానాలను రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించారు. వెలమ, కమ్మ సామాజిక వర్గానికి ఒక్కో సీటును కేటాయించారు.

మిగతా 3లో...

## రైతు సమస్యలు
## తీర్చడంలో ఘోరంగా
# విఫలం

- నీళ్లు లేక అల్లాడుతున్న రైతాంగం
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,మార్చి25 క్విక్ టుడే :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను తీర్చడంలో విఫలమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. మాజీ మంత్రులు దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, పెద్ది సుదర్శన్ రెడ్డిలతో క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలు తెలుసుకునేందుకు వెళ్లినట్లు తెలిపారు. లక్ష్మీభాయి తండాకు వెళ్లినప్పుడు రైతుల కళ్లల్లో కన్నీళ్లు, ఆవేదన తాము ప్రత్యక్షంగా చూశామన్నారు. ఒకరైతు సత్తెమ్మ పొలంలోకి వెళ్లి చూడగా 4 బోర్లు వేస్తే చుక్క నీరు పడలేదు. బావుల పూడిక తీసేందుకు క్రేన్లను అద్దెకు తీసుకుంటున్నారు. దాదాపు రూ.4 లక్షల రూపాయాలు అప్పు అయిందని, తమ దృష్టికి వచ్చిందన్నారు. లక్ష్మీ అనే రైతు 6 బోర్లు, జంకు 9 బోర్లు,

మిగతా 3లో...




## ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడిగా బాబూమోహన్

**హైదరాబాద్,మార్చి25 క్విక్ టుడే :** ప్రజాశాంతి పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా ప్రముఖ సినీ నటుడు, మాజీ మంత్రి బాబూ మోహన్‌ను ఆ పార్టీ అధినేత కేఏ పాల్ నియమించారు. బాబూ మోహన్ కొద్ది రోజుల క్రితమే ప్రజా శాంతి పార్టీలో చేరారు. బిజెపి పార్టీ పెద్దల వైఖరిపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ పార్టీ తనని తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కూడా బాబూ మోహన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చివరకు ఆయనకు అందోల్ నుంచి బీజేపీ టికెట్ ఇచ్చింది. ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన దామోదర రాజనరసింహ చేతిలో ఘోరంగా ఓటమి చెందారు. బీఆర్ఎస్ నుంచి

మిగతా 3లో...

## మహిళల ఆదాయం
# రెట్టింపు చేసి చూపిస్తా

- ఆడబిడ్డల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొస్తా
- వైసీపీ అరాచకాలకు అడ్డుకట్ట వేస్తా
- దేశం గర్వించేలా కుప్పంను తీర్చిదిద్దుతా
- మద్యంతో జగన్ దోపిడీకి పాల్పడ్డారు
- కుప్పం సభలో చంద్రబాబు వెల్లడి



**కుప్పం,మార్చి25 క్విక్ టుడే :** టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే మహిళల ఆదాయం రెట్టింపు చేసి చూపిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. సోమవారం కుప్పంపర్యటనలో భాగంగా ఆయన మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. దేశం గర్వించేలా కుప్పం నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని చెప్పారు. వైసీపీ హయాంలో చీకటి వ్యాపారాలు చేసి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. 'డబ్బుకు కక్కుర్తి పడి విదేశాల నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి అమ్ముకునే పరిస్థితికి వచ్చారు. టీడీపీ హయాంలో అక్రమార్కులు రాష్ట్రంలోకి రావడానికే భయపడ్డారు. అలాంటిది ఈ ప్రభుత్వానికి బాధ్యత ఉందా.? అంటూ నిలదీశారు. అవసరమైతే ఆడబిడ్డల కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొస్తామని చంద్రబాబు తెలిపారు. దేశంలో ఆడబిడ్డల గురించి మాట్లాడిన తొలి పార్టీ టీడీపీ అని.. వారికి ఆస్తిలో సమాన

మిగతా 3లో...



## రేపటి నుంచి
# 'మేమంతా సిద్ధం'

- బస్సుయాత్ర చేపట్టనున్న సీఎం జగన్

**అమరావతి,మార్చి25 క్విక్ టుడే :** బుధవారం నుంచి సీఎం వైఎస్ జగన్ బస్సు యాత్ర చేపట్టనున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 'మేమంతా సిద్ధం' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర నిర్వహించనున్నారు. ఈ బస్సు యాత్ర ఇడుపులపాయ నుంచి మొదలై ఇచ్ఛాపురం వరకు సాగనుంది. ఈ నెల 27న ఇడుపులపాయలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఘాట్ వద్ద ప్రార్థనలు చేసిన అనంతరం

మిగతా 3లో...



## ఫోన్ ట్యాపింగ్‌లో పోలీసుల
# దూకుడు

- మాజీ ఇంటిలిజెన్స్ చీఫ్ కోసం వేట
- అమెనికాలో ఉన్న మాజీ అధికారి

**హైదరాబాద్,మార్చి25 క్విక్ టుడే :** తెలుగు రాష్ట్రాల్లోపెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకో కీలక విషయం బయటికొస్తోంది. ఇప్పటికే ఈ కేసులో ఎస్ఐబీ డీఎస్పీ ప్రణీత్‌రావు, మరో ఇద్దరు పోలీసు ఉన్నతాధికారులు భుజంగరావు, తిరుపతన్నను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ప్రణీత్‌రావు కస్టడీ ద్వారా కీలక విషయాలను రాబట్టడంలో దర్యాప్తు బృందం దూకుడుగా వ్యవహరిస్తోంది. అయితే ఈ వ్యవహారంలో ఏ1 నిందితుడిగా ఉన్న ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు కోసం పోలీసులు వెతకడం మొదలుపెట్టారు. ఆయన అమెరికాలో ఉండటంతో పోలీసులకు ఒకింత కష్టమైంది. తాజాగా అందుతున్న సమాచారం మేరకు

మిగతా 3లో...

## జర్నలిస్టుల హక్కుల సాధన కోసం

# అలుపెరుగని పోరాటం

**జర్నలిస్టు హక్కుల సాధన పోరాటానికి కదం తొక్కు**
**జర్నలిస్టుల మహాసభను జయప్రదం చేయాలని పిలుపు**
**మార్చి 31 ఆల్ ఇండియా ఈ న్యూస్ పేపర్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ మహాసభ**
**చుంచు కుమార్ ప్రోగ్రాం కన్వీనర్**

**హైదరాబాద్ : మార్చి 25 క్విక్ టుడే :** జర్నలిస్టుల హక్కుల సాధనలో అల్ ఇండియా ఈ న్యూస్ పేపర్ జర్నలిస్ట్ యూనియన్ . అలుపెరగని పోరాటం చేస్తోందని అల్ ఇండియా ఈ న్యూస్ పేపర్ జర్నలిస్ట్ యూనియన్ ప్రోగ్రాం కన్వీనర్ చుంచు కుమార్ అన్నారు. మీడియా అకాడమీ ఫెడరేషన్ ఆవిర్భావం తర్వాతనే డిజిటల్ మీడియాకు సరైన గుర్తింపు దక్కుతోందన్నారు. ఆదివారం బంజర హిల్స్ హైదరాబాద్ లో మీడియా అకాడమీ ఫెడరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టులు, లేదంటే కాదని కొన్నివర్గాలు చేసిన దుష్ప్రచారాన్ని మీడియా అకాడమీ ఫెడరేషన్ విజయవంతంగా తిప్పికొట్టిందన్నారు. నిఖార్సయిన జర్నలిజానికి అక్రిడేషన్ తో ఎటువంటి సంబంధం లేదని ఈ విషయాన్ని అందరూ గుర్తించాలన్నారు. మార్చి 31 ఆదివారం రోజున ఉదయం 9:30 కు సుందరయ్య విజ్ఞాన కేంద్రం



హైదరాబాద్ లో జరిగే ఆల్ ఇండియా ఈ న్యూస్ పేపర్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ ప్రథమ మహాసభకు పాత్రికేయులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు .. జర్నలిస్టుజాతీయ మహాసభలకు ముఖ్య అతిథులుగా మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు. మంత్రి సీతక్క. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి. తెలంగాణ ఉద్యమ నేత గాదె అన్నయ్య. తెలంగాణ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అనంచిన్ని వెంకటేశ్వరరావు. ప్రజా సేవకులు ఆర్కే యాదవ్. డెమోక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్. అధ్యక్షులు కృష్ణారెడ్డి. మీడియా అకాడమీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డాక్టర్. ఇసంపెల్లి వేణు భాస్కరన్న. తదితరులు పాల్గొని ప్రసంగిస్తారు. వివక్షత లేదని, చిన్న పెద్ద తారతమ్యం లేదని వర్కింగ్ జర్నలిస్టులందరికీ అన్ని ప్రభుత్వ రాయితీలు, సంక్షేమ ఫలాలు అందాలన్నారు. ఆ దిశగా అటు ప్రభుత్వం ఇటు తోటి పాత్రికేయ సంఘాలు పనిచేయాల న్నారు. చిన్న మీడియాలు, డిజిటల్ మీడియాలు, అక్రిడేషన్లు అంటూ వివక్షత కనబర్చిన పరిస్థితుల్లో మీడియా అకాడమీ ఫెడరేషన్ గట్టిగా పోరాటాలు చేయడంతో నేడు ఆయా మీడియాల్లో పనిచేస్తున్న వారందరికీ సరైన గుర్తింపుదక్కు తోందన్నారు. ఇదంతా మీడియా అకాడమీ ఫెడరేషన్ సాధించిన విజయంగా ఆయన అభివర్ణిం చారు. మీడియా అకాడమీ ఇప్ప టికే దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల సాధన కోసం అలుపెర గనిపోరాటం చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అపరాది నంపెల్లి. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల సుమన్. రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజీవ్. తాళ్ళ అనిల్. తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా హెూలీ వేడుకలు









**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, క్విక్ టుడే న్యూస్ (ప్రతినిధి) :** హెూలీ పండుగను జిల్లా ప్రజలందరూ ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన హెూలీ వేడుకల్లో ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ దంపతులు మరియు పిల్లలతో కలిసి పాల్గొన్నారు . రంగుల పండుగ రావడంతో ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాల్లో మునిగి తేలారు. చిన్న పెద్ద తేడా తెలియకుండా రంగులతో ఆడుకున్నారు.జిల్లా కలెక్టర్, పిఓ దంపతులు పిల్లలతో మరియు సిబ్బందితో సరదాగా నృత్యాలు చేస్తూ రంగుల పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ స్నేహపూర్వక వాతావరణం లో ఆయనకు రంగులు కాకుండా సహజమైన రంగులను వాడి హెూలీ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ హెూలీ పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని అన్నారు. జిల్లా ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ హెూలీ వేడుకల్లో మహిళా శిశు సంక్షేమ అధికారి విజేత, పరిపాలనాధికారి గన్యా, కలెక్టరేట్ సూపర్డెంట్ రమాదేవి, మరియు కార్యాలయ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విలేకరి కుటుంబానికి రూ.50 వేలు అందజేసిన ఆంధ్రప్రభ జనరల్ మేనేజర్




**మణుగూరు మార్చి 25, క్విక్ టుడే న్యూస్ :** మణుగూరు మండలానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు జగన్నాథరాజు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మధ్యాహ్నం హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో అకస్మాత్తుగా గుండెపోటు సంభవించి మరణించారు. విషయం తెలుసుకున్న జగన్నాథరాజు మిత్రుడు ఆంధ్రప్రభ దినపత్రిక జనరల్ మేనేజర్ పసునూరి భాస్కర్ సోమవారం హుటాహుటిన హైదరాబాద్ నుండి తన సోదరుడు పసునూరి రమేష్ ను పంపించి అతని చేత 50వేల రూపాయల ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పసునూరి భాస్కర్ మాట్లాడుతూ జగన్నాథరాజు చిన్న వయసులోని ఆకస్మిక మరణం చెందడం చాలా బాధాకరమని, పాత్రికేయ వృత్తిలో ఎన్నో విశిష్ట సేవలు అందించిన జగన్నాథ రాజు ఆకస్మిక మరణం తీరనిలోటని అన్నారు. కార్యక్రమంలో మేము సైతం సభ్యులు రంగా శ్రీనివాసరావు కొండలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా హెూలీ వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్విక్ టుడే న్యూస్ (ప్రతినిధి) :** జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా జిల్లా పోలీస్ అధికారులంతా కలిసి ఎస్పీ క్యాంప్ కార్యాలయానికి వెళ్లి హెూలీ వేడుకలకు ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ని ఆహ్వానించారు.అక్కడ అధికారులు,సిబ్బంది రంగులు జల్లుకుంటూ సందడి చేశారు. అనంతరం ఎస్పీ గారితో కలిసి అధికారులంతా



హేమచంద్రాపురం నందు గల పోలీస్ హెడ్ క్వార్టర్స్ నకు చేసుకుని పోలీస్ బ్యాండ్ చప్పుళ్లకు నృత్యాలు చేశారు.జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది హెడ్ క్వార్టర్స్ నందు ఆనందోత్సవాల మధ్య కేరింతలతో హెూలీ వేడుకలను జరుపుకున్నారు. ఈ ఉత్సవాల్లో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్,ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను మరియు సీఐలు,ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

PLOTS FOR SALE

JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE

INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD,
WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

(మొదటి పేజీ తరువాయి)

## రేపటి నుంచి 'మేమంతా సిద్ధం'..

మేమంతా సిద్ధం యాత్ర ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి జగన్.. ఉదయం 10.56 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి మధ్యాహ్నం ఇడుపులపాయ చేరుకుంటారు. అక్కడ వైఎస్సార్ ఘాట్ వద్ద ప్రార్థనల అనంతరం నివాళి అర్పించి అక్కడి నుంచి ప్రొద్దుటూరు బయలుదేరుతారు (వయా వేంపల్లి, వీరపునాయునిపల్లె, ఎర్రగుంట్ల) చేరుకుంటారు. సాయంత్రం ప్రొద్దుటూరులో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం అక్కడినుంచి నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డకు (వయా దువ్వూరు, చాగలమర్రి)కు చేరుకుని రాత్రికి బస చేస్తారు. కనీసం ఒక నెలపాటు సాగే యాత్ర 21 జిల్లాలను కవర్ చేస్తుంది. పార్టీ శ్రేణులను ఎన్నికలకు సన్నద్ధం చేయడానికి సిద్ధం సభలు నిర్వహించిన నాలుగు జిల్లాలు (విశాఖపట్నం, ఏలూరు, అనంతపురం, బాపట్ల) మినహా.. మిగతా జిల్లాల్లో బస్సు యాత్ర నిర్వహించనుంది వైసీపీ. ప్రతి రోజూ ఒక పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో బస్సు యాత్ర కొనసాగనుంది. ఈ యాత్రలో ఉదయం పూట వివిధ వర్గాలు, రంగాల ప్రజలతో ముఖ్యమంత్రి జగన్ సమావేశంకానున్నారు.

## ఘనంగా హోలీ సంబురాలు

ఎక్కి గల్లీ గల్లీ తిరుగుతూ కన్పించిన వారందరికీ రంగులు పూసి హోలీ వేడుకలు జరుపుకున్నారు. దారిలో కన్పించిన పారిశుధ్య కార్మికుల వద్దకు వెళ్లి రంగులు పూసి ఆప్యాయంగా పలకరిస్తూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. దారిలో కన్పించిన ఆటో డ్రైవర్లు, కూలీలు, చిరు వ్యాపారుల వద్దకు వెళ్లి రంగులు పూస్తూ హోలీ సంబురాలు జరుపుకున్నారు. హోలీ వేడుకల్లో పలు చోట్ల విషాద ఘటనలు చోటుచేసుకున్నాయి. హోలీ ఆడిన తర్వాత స్నానం చేసేందుకు వార్ధా నదికి వెళ్లిన నలుగురు యువకులు గల్లంతయ్యారు. ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తాటిపల్లిలో ఈ ఘటన జరిగింది. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు.. యువకుల మృతదేహాలను గుర్తించారు. నలుగురు యువకులు కౌటాల మండలం నదిమాబాద్‌కు చెందిన సంతోష్, ప్రవీణ్, కమలాకర్, సాయిగా గుర్తించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం కౌటాల ఆస్పత్రికి తరలించారు. ఇటు నారాయణపేట జిల్లా కేంద్రంలోని గోపాల్ పేట వీధిలో మినీ వాటర్ ట్యాంక్ కూలింది. ఈ ఘటనలో బాలిక చనిపోయింది. రాత్రి కామదహనం సందర్భంగా వేసిన మంటలకు పక్కనే ఉన్న మినీ వాటర్ ట్యాంక్ వేడెక్కి కూలడంతో బాలిక ప్రణతి చనిపోయింది. మరో ఇద్దరికి గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నందుపల్లిలోనూ విషాదం చోటుచేసుకుంది. నందుపల్లికి చెందిన జగన్, సురేష్ హోలీ అడి స్నానం చేసేందుకు వెళ్లి పెద్ద చెరువులో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు చెరువు దగ్గరికి చేరుకుని గజ ఈతగాళ్ల సాయంతో జగన్, సురేష్ మృతదేహాలను వెలికి తీయించారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఉస్మానియా మార్చురికి తరలించారు.

## ఆధార్ తరహాలో హెల్త్ డిజిటల్ కార్డులు

అవసరమైన చికిత్స అందించేందుకు వీలుగా డిజిటల్ హెల్త్ ప్రొ÷ల్ కార్డును ప్రత్యేక నంబర్‌తో అనుసంధానం చేయనున్నారు. హెల్త్ ప్రొ÷ర్ కార్డుపై ఉన్న నెంబర్ గానీ.. పేరు గానీ ఎంటర్ చేయగానే.. ఆ వ్యక్తికి సంబంధించిన వైద్య సేవల వివరాలు తెలుస్తాయన్నారు. దీని వల్ల వారు ఏ వైద్యుడిని సంప్రదించినా.. వారివారి ఆరోగ్య స్థితిగతులను వెంటనే తెలుసుకునే వీలు ఉంటుందని.. మెరుగైన వైద్యసేవలు పొందేందుకు కూడా ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. ఆర్టీసీ కళాభవన్‌లో జరిగిన సన్మాన సభలో రాజకీయాల్లో ఎలా ఎంట్రీ ఇచ్చారో కూడా మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. తన తండ్రి శ్రీపాదరావు మరణం తర్వాత కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ తనను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారని చెప్పారు. తన తల్లి జయశ్రీ ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చానన్నారు. 25ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఐదు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా రాష్ట్ర ప్రజలకు సేవలు అందించినట్టు చెప్పారాయన. కాంగ్రెస్ పార్టీలో సేవలు అందించాలంటే చాలా సహనం ఉండాలని.. మంథని ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం... తనకు గన్‌మెన్‌ను తొలగించినా.. భయపెట్టే ప్రయత్నం చేసినా.. వెనకడుగు వేయలేదన్నారు. హంగూ ఆర్భాటాలకు పోకుండా సాధారణ వ్యక్తిగానే పనిచేశానని చెప్పారు. హౌస్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ కిషన్‌రావు, వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ మాజీ అధ్యక్షుడు వి.నాగభూషణం, నడిపెల్లి వేణుగోపాల్‌రావు, ఇనుగాల భీమారావులు మంత్రికి జ్ఞాపిక అందజేసి సత్కరించారు. సభలో మాజీ ఎంపీ సుగుణకుమారి, వైదిక సంస్థ అధ్యక్షుడు సత్యనారాయణతోపాటు పలువురు పాల్గొన్నారు.

## హైదరాబాద్ అభ్యర్థిగా గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ల

రిజర్వ్ స్థానాల్లోనూ సమాన అవకాశాలు కల్పించారు. ఎస్టీల్లో ఆదివాసీ, మైదాన గిరిజనులకు సమానంగా సీట్లు ఇచ్చారు. ఆదిలాబాద్ స్థానాన్ని ఆదివాసీ గోండు గిరిజనులకు కేటాయించగా, మహబూబాబాద్ స్థానాన్ని మైదాన ప్రాంత గిరిజన లంబాడా గిరిజనులకు కేటాయించటం విశేషం. ఎస్సీ నియోజకవర్గాల్లో రెండు స్థానాలను మాదిగ (నాగర్‌కర్నూల్, వరంగల్) లకు, పెద్దపల్లి లోక్‌సభ స్థానాన్ని మాల సామాజిక వర్గానికి కేటాయించారు. బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థుల జాబితాలో ఆదిలాబాద్- ఆత్రం సక్కు,మల్కాజిగిరి- రాగిడి లక్ష్మారెడ్డి, ఖమ్మం-నామా నాగేశ్వర్‌రావు, మహబూబాబాద్- మాలోత్ కవిత,కరీంనగర్- బోయినపల్లి వినోద్ కుమార్, పెద్దపల్లి- కొప్పుల ఈశ్వర్, మహబూబ్‌నగర్- మన్నె శ్రీనివాస్‌రెడ్డి, చేవెళ్ల- కాసాని జ్ఞానేశ్వర్, వరంగల్- కడియం కావ్య, జహీరాబాద్- గాలి అనిల్‌కుమార్, నిజామాబాద్- బాజిరెడ్డి గోవర్ధన్, సికింద్రాబాద్- పద్మారావుగౌడ్, నాగర్‌కర్నూల్- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, భువనగిరి- క్యామ మల్లేశ్, నల్లగొండ- కంచర్ల కృష్ణారెడ్డిమెదక్- వెంకట్రామిరెడ్డి, హైదరాబాద్- గడ్డం శ్రీనివాస్ యాదవ్‌లను ఖరారు చేశారు.

## వచ్చే మూడు రోజులు మండే ఎండలు

వ్యాప్తంగా ఎండలు భారీగ మండుతాయని హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న వాతావరణ శాఖ వెల్లడించింది. వచ్చే 2-3 రోజులు అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. మార్చి నెలలోనే ఎండలు తీవ్ర స్థాయిలో మండిపోతున్నాయి. ప్రజలు మధ్యాహ్న సమయంలో ఇంటి నుంచి బయటకు రావడానికి భయపడుతున్నారు. అంతలా భానుడు మండిపడుతున్నాడు. అయితే తెలంగాణ వాతావరణ శాఖ రాష్ట్ర ప్రజలకు మరో హెచ్చరిక జారీ చేసింది. రానున్న 2-3 రోజుల పాటు పగటి ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయని తెలిపింది. నిన్న మొన్నటితో పోల్చితే అధిక వేడి ఉంటుందని వెల్లడించింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని %×వీణ% సూచించింది. ప్రస్తుతం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు 39 డిగ్రీలు, రాత్రి పూట 26 డిగ్రీలు నమోదవుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. గడిచిన నాలుగు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా పగటి ఉష్ణోగ్రతలు భారీగా పెరిగాయని తెలిపింది. వచ్చే మూడు రోజులు రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని అంచనా వేసింది. ఈ మూడు రోజులు కొన్ని ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటే అవకాశం ఉందని తెలిపింది. దీంతో అవసరం ఉంటనే ప్రజలు బయటకు రావాలని సూచించింది. ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు బయటకు వచ్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించింది.

## రైతు సమస్యలు తీర్చడంలో ఘోరంగా విఫలం

శివశంకర్ 6 బోర్లు, విజయ 4 బోర్లు వేసినా నీళ్లు సరిగా రాక.. మరోవైపు ప్రభుత్వం నీళు ఇచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని హరీష్ రావు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని, గత 10 ఏళ్లలో తమకు ఇలాంటి పరిస్థితి తొలిసారి వచ్చిందని తండా వాసులు చెప్పినట్లు గుర్తుచేశారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'కేవలం 3 నెలల కాంగ్రెస్ పాలన చూస్తే, ప్రజా సమస్యలు వీరికి పట్టవని తేలిపోయింది. కాంగ్రెస్ పాలనలో 180 మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరం. కానీ ప్రజల దృష్టి మరల్చేందుకు చిల్లర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వ నీటి నిర్వహణ లేక, రైతు బంధు రాకపోవడం, కరెంట్ ఎప్పుడు వస్తదో ఎప్పుడు రాదో తెల్వక రైతులపై ఆర్థిక భారం పడుతుందన్నారు. నీళ్లు లేక పంటలు ఎండపోవడం, వడగళ్ల వాన, అకాల వర్షాలతో మొత్తం 20 లక్షల ఎకరాలకు పైగా పంటలకు నష్టం వాటిల్లింది. రైతులను కలిసిన మంత్రి ఉన్నాడా. లేక రైతులకు ప్రభుత్వం ఉందని అధికారులను పంపించి అయినా భరోసా కల్పించారా అని ప్రశ్నించారు. గత 10 ఏళ్లలో కేసీఆర్ పాలనలో ఒక్కరైతు కూడా బోర్లు వేయలేదు. కానీ కాంగ్రెస్ వంద రోజుల పాలనలో బోర్లు వేసి అప్పులై ఆత్మహత్యలు, కొత్త మోటార్లు కొనుక్కోవడం, క్రేన్లు తీసుకొచ్చి ఖర్చు చేయడం చూస్తున్నాం.

# పొలం వద్ద వృద్ధుడి ని హత్య చేసిన గుర్తు తెలియని దుండగులు

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన డి.ఎస్.పి వెంకట్ రెడ్డి, సిఐ జాన్ రెడ్డి







**కౌడిపల్లి** వృద్ధుడిని పొలం వద్ద అతికిరాతకంగా హత్య చేసిన సంఘటన మండల కేంద్రమైన కౌడిపల్లి లో సోమవారం రోజున చోటుచేసుకుంది సంఘటన స్థలాన్ని తూప్రాన్ డి.ఎస్.పి వెంకట్ రెడ్డి, నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, పరిశీలించారు వివరాల్లోకెళ్తే పోలీసులు మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కౌడిపల్లి గ్రామానికి చెందిన రాజం భూమయ్య 65 గత నెల రోజుల నుండి తనకున్న వ్యవ సాయ పొలం వద్ద రాత్రిపూట వెళ్లి ఉదయం ఇంటికి తిరిగి వస్తాడు అదే క్రమంలో ఆదివారం రాత్రి భోజనం చేసి ఎనిమిది గంటల ప్రాంతంలో పొలం వద్దకు వెళ్లాడు సోమవారం ఉద యం భూమయ్య ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొ లం వద్దకు వెళ్లి చూడగా మంచం మీద పడుకొని ఉన్న భూమ య్య చనిపోయి ఉన్నాడు పదునైన ఆయుధంతో కొట్టినట్లు గాయాలు ఆగుపించాయి విషయం తెలుసుకున్న ఎస్సై రంజిత్ రెడ్డి సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని ఉన్నత అధికా రులకు సమాచారం ఇవ్వడంతో డి.ఎస్.పి వెంకట్ రెడ్డి సిఐ జాన్ రెడ్డి ల ఆధ్వర్యంలో జాగిలాలను రప్పించి సంఘటన స్థలా న్ని పరిశీలింప చేశారు క్లూస్ టీం ఆధ్వర్యంలో వివరాలను సేక రించారు మృతుని భార్య దుర్గమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసు పత్రి నర్సాపూర్ కు తరలించినట్లు ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు మృతునికి కుమారుడు శంకర్ కూతురు పోచవ్వ ఉన్నారు.

# భార్యతో గొడవ.. జడ్జి సూసైడ్

చదువులో రాణించి ..చిన్న వయసులోనే జడ్జీ అయ్యాడు! ఇంత సాధించి చివరికి కుటుంబ కలహాలు తో మనస్తాపం చెంది..కనపడని లోకాలకు?

ఇటీవల కాలంలో చాలా మంది చిన్న చిన్న విషయాలకే క్షణికావేశానికి గురవుతున్నారు.

మంచి చదువు ఉండి.. సొసైటీలో గౌరవమైన స్థానంలో ఉన్నవాళ్లు సైతం కొన్ని విషయాల్లో మనస్థాపానికి గురై దారుణమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు

హైదరాబాద్ నాంపల్లిలో విషాదం చోటు చేసుకుంది.

నాంపల్లి ఎక్సైజ్ ప్రత్యేక జేఎఫ్‌సీఎం జడ్జీ ఎ మనికంఠ (36) ఆత్మహత్యకు పాల్పడ్డాడు.



బాగ్ అంబర్‌పేటలోని ఓ అపార్ట్ మెంట్ లో ఆయన కుటుంబంతో ఉంటున్నారు. మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన లావణ్యతో ఏడు సంవత్సరాల క్రితం మనికంఠ పెళ్లైంది. వీరికి విశ్వనాథ్ (5) అనే కొడుకు ఉన్నాడు. గత కొంత కాలంగా మణికంఠ తన భార్యతో గొడవలు పడుతున్నట్లు తెలుస్తుంది.

ఇటీవల మనికంఠతో గొడవ పడి తన కొడుకుతో లావణ్య పుట్టింటికి వెళ్లింది. మరోవైపు మనికంఠ తల్లి ఆరోగ్యం పరిస్థితి విషమించడంతో ఆస్పత్రిలో చేర్పించాడు. ఓ వైపు తల్లి ఆరోగ్య పరిస్తితి విషమించడం, ప్రాణంగా చూసుకుంటున్న కొడుకుని భార్య పుట్టింటికి తీసుకుపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఆదివారం భార్యకు ఫోన్ చేయగా మళ్లీ ఇద్దరి మధ్య గొడవ జరిగింది. నిన్ను, కొడుకును చూడాలని ఉందని.. రాకుంటే ఆత్మహత్య చేసుకుంటానని భార్యకు ఫోన్ చేసి చెప్పాడు. భార్య మాట వినదు.. తల్లి ఆరోగ్య పరిస్థితి బాగలేదు.. ఇలా అన్ని రకాలుగా మనోవేదనకు గురయ్యాడు మనికంఠ. ఈ క్రమంలోనే జీవితంపై విరక్తి చెంది బెడ్ రూమ్ లోకి వెళ్లి భార్య చున్నీతో ఫ్యాన్ కి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు ఎంత పిలిచినా స్పందన రాకపోవడంతో తలుపులు బద్దలు కొట్టి చూడగా ఫ్యాన్ కి వేలాడుతూ కనిపించాడు. కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని.. మణికంఠ మృతదేహాన్ని ఉస్మానియాకి తరలించారు. కుటుంబ కలహాల కారణంగానే ఆయన ఆత్మహత్య చేసుకున్నట్లు అంబర్ పేట్ ఇన్స్‌పెక్టర్ అశోక్ తెలిపారు. చిన్న వయసులో జడ్జీ స్థాయికి ఎదిగిన మణికంఠ ఇలాంటి నిర్ణయం తీసుకుంటాడని ఊహించలేకపోయామని తోటి న్యాయమూర్తులు, న్యాయవాదులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మణికంఠ మృతితో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

# పెట్టికోట సమీపంలోవిగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి







**కొలిమిగుండ్ల, మార్చి 25, (న్యూస్ 9):**
కొలిమిగుండ్ల మండల ంలోని పెట్టికోట గ్రామ సమీపంలో ఉన్న కాచూటి విశ్వేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణం కార్యక్రమంలో భాగంగా ఆల యంలో శివలింగం , ధ్వజస్తంభం, పోతులూరి వీరబ్రహ్మేం ద్రస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఉదయం నుండి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లా శ్రీలక్ష్మి,అంబటి గురువిరెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డి, లాయర్ మహేశ్వర్ రెడ్డి, కోటపాడు ఈశ్వర్ రెడ్డి, ఎర్రగుడి వెంకటేశ్వర రెడ్డి, కంబగిరి స్వామి, కలవటాల తిమ్మారెడ్డి, బి .మహేశ్వర్ రెడ్డి, డి .దస్తగిరి, పెద్ద వెంతుర్ల వెంకటేశ్వర్ రెడ్డి, నందిపాడు గురెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, అసె థ్ రెడ్డి,సోమశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, టైర్ల శివారెడ్డి, డీలర్ వెంకట్రాంరెడ్డి, ఇంకా తదితర భక్తులు పాల్గొన్నారు.

## పెట్టికోట సమీపంలోవిగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

**కొలిమిగుండ్ల, మార్చి 25, (న్యూస్ 9):** కొలిమిగుండ్ల మండలంలోని పెట్టికోట గ్రామ సమీపంలో ఉన్న కాచూటి విశ్వేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణం కార్యక్రమంలో భాగంగా ఆలయంలో శివలింగం , ధ్వజస్తంభం, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో



ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఉదయం నుండి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లా శ్రీలక్ష్మి,అంబటి గురువిరెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డి, లాయర్ మహేశ్వర్ రెడ్డి, కోటపాడు ఈశ్వర్ రెడ్డి, ఎర్రగుడి వెంకటేశ్వర రెడ్డి, కంబగిరి స్వామి, కలవటాల తిమ్మారెడ్డి, బి .మహేశ్వర్ రెడ్డి, డి .దస్తగిరి, పెద్ద వెంతుర్ల వెంకటేశ్వర్ రెడ్డి, నందిపాడు గురెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, అసె థ్ రెడ్డి,సోమశేఖర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, టైర్ల శివారెడ్డి, డీలర్ వెంకట్రాంరెడ్డి, ఇంకా తదితర భక్తులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడిగా బాబూమోహన్

చంటి క్రాంతి కిరణ్ రెండో స్థానంలో నిలువగా బాబూ మోహన్ మూడో స్థానానికే పరిమితమయ్యారు. అయితే పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన వరంగల్ నుంచి పోటీ చేసే అవకాశం ఇవ్వాలని కోరారు. దీనికి బిజెపి నిరాకరించింది. దీంతో ఆయన ప్రజాశాంతి పార్టీలో చేరారు. ఆయన వరంగల్ నుంచి ఎంపిగా పోటీ చేసే అవకాశం ఉంది.

## ఫోన్ ట్యాపింగ్‌లో పోలీసుల దూకుడు

ఈ కేసులో బిగ్ అప్డేట్ వచ్చినట్లుగా తెలిసింది. ఈ కేసు వ్యవహారంలో ప్రభాకర్ రావు పోలీసు ఉన్నతాధికారికి టచ్‌లోకి వచ్చినట్లుగా సమాచారం. అమెరికా నుంచి ఓ ఉన్నతాధికారికి ప్రభాకర్ రావు కాల్ చేసినట్లు తెలుస్తోంది. క్యాన్సర్ చికిత్స కోసం తాను అమెరికాకు వచ్చానని.. జూన్ లేదా జులైలో తిరిగి హైదరాబాద్ వస్తానని ఫోన్‌లో చెప్పారని తెలుస్తోంది. ఆ ఉన్నతాధికారికి ప్రభాకర్ రావుకు మధ్య జరిగిన సంభాషణ ఇప్పుడు లీక్ అయ్యింది. 'ఇప్పుడు ప్రభుత్వం చెబితే మీరు ఎలా పనిచేస్తున్నారో అప్పుడు మేం కూడా ప్రభుత్వం చెబితే పనిచేశాం. ఎంతైనా మనం పోలీసులం.. మనం.. మనం ఒకటి. మా ఇళ్లల్లో ఎందుకు సోదాలు చేస్తున్నారు..?' అని సదరు ఉన్నతాధికారిని ప్రభాకర్ రావు ప్రశ్నించారు. దీంతో ఆయన చెప్పిన మాటలన్నీ విన్న ఆ ఉన్నతాధికారి.. 'మీరు ఏదైనా చెప్పదలుచుకుంటే అధికారిక మెయిల్‌కు పూర్తిగా సమాధానం రాసి పంపండి' అని బదులిచ్చారు. దీనికి స్పందించని ప్రభాకర్ రావు ఫోన్ చేయడం గమనార్హం.

## మహిళల ఆదాయం రెట్టింపు చేసి చూపిస్తా

హక్కులు కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. 'తల్లిదండ్రులు ఆస్తి ఇవ్వకపోతే పోరాడి మరీ కోర్టుకు వెళ్లి తెచ్చుకునే హక్కు కల్పించారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, డ్వాక్రా సంఘాల ఏర్పాటుతో మహిళల్లో చైతన్యం తీసుకొచ్చాం. మహిళలకు ఆర్థిక స్వాతంత్య్రం ఇవ్వాలని ఆలోచన చేసిందే టీడీపీ. 2 కోట్ల మంది మహిళలకు హామీ ఇస్తున్నా. మహిళల ఆదాయం రెట్టింపు చేస్తాం. జగన్ లా రూ.10 ఇచ్చి రూ.100 లాగడం కాదు. సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచుతాం. అధికారంలోకి వస్తే ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 అకౌంట్ లో వేస్తాం' అని హామీ ఇచ్చారు. మహిళలు ఆర్థికంగా పైకి రావాలంటే ఇంటికి 2 ఆవులు ఇవ్వాలనుకున్నా మని.. అప్పుడు దీనిపై అవహేళన చేశారని చంద్రబాబు గుర్తు చేశారు. కుప్పంలో వెయ్యి లీటర్లతో ప్రారంభమైన పాల సేకరణ.. ఇప్పుడు 4 లక్షల లీటర్లకు చేరుకుంది. ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసం ఇంటింటికీ మరుగుదొడ్లు కట్టించామని అన్నారు.

# రైతులకు అండగా ఉంటాం

## బిఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదన్న అర్వింద్

**నిజామాబాద్,మార్చి25:** పసుపు రైతులకు మేలు చేసేది కేవలం బిజెపి మాత్రమేనని ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. గత ప్రభుత్వంలో కెసిఆర్ మాయమాటలతో రైతులను మోసం చేయడంతో పాటు మద్దతు ధరల విషయంలో చేతులెత్తేసారని మండిపడ్డారు. సమస్యలు పరిష్కరించడంలో కెసిఆర్‌కు ఏనాడూ చిత్తశుద్ధి లేదని అన్నారు. రైతులకు అండగా ప్రధాని నిలిచారని అన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు హామీని నిలుపుకున్నామని వారికి తప్పకుండా న్యాయం చేస్తామని అన్నారు. బిఆర్ఎస్‌ను నమ్ముకుంటే ఏమీ జరగదని తేలిపోయిందన్నారు. తెలంగాణలో రైతులను మోసం చేయడంలో కెసిఆర్‌ను మించిన నేత లేరన్నారు. అందుకే ఎమ్మెల్సీ కవితకు బిజెపికి మంచి గుణపాఠం చెప్పారని అన్నారు. ఆమె లిక్కర్ కేసులో ఇరుక్కుని రాష్ట్ర ప్రజల గౌరవం తీసిందన్నారు. ఇది తెలంగాణ ప్రజలకు అవమానం జరిగిన వ్యవహారంగా చూడాలన్నారు. రైతులకు మేలు చేసే విధంగా మోడీ నిరంతరం ఆలోచిస్తారని తెలిపారు. పసుపు రైతుల మేలు కోసం, గిట్టుబాటు ధర కోసం పసుపును తెలంగాణ బ్రాండ్ పేరుతో ప్రమోట్ చేసిన ఘనత బిజెపిదని అన్నారు.

## ఆ ఇమేజ్ ల సారాంశం విడదీయలేని అనుబంధమే నీరు చెట్టు - చెట్టు నీరు

**డాక్టర్ టి సురేందర్ సేవ్ ఎర్త్ ఫౌండేషన్**




**హైదరాబాద్, :** ప్రతిరోజు ప్రముఖులకు ఒక స్వచ్ఛంద సేవకుడు పర్యావరణ ప్రేమికుడు ఒక నీటి బిందువు ఒక మొక్క నమస్కారం మళ్లీ ఒక మొక్క ఆ తర్వాత ఒక నీటి బిందువును శుభోదయం అంటూ పంపించేవారు ఒకరోజు ప్రతిరోజు మీ శుభోదయం పలకరింపు మాకెంతో సంతృప్తినిస్తుంది కానీ అందరూ ఎన్నో రకాల సూక్తులు మంచి మాటలు ఇమేజెస్ ఇలా చాలా రకాల వాటితో గుడ్ మార్నింగ్ చెప్తారు కానీ నీవిలా పంపిస్తావు మంచిగా అనిపిస్తుంది కానీ మర్మమేమో తెలియకుండ ఉంది కావున ఒకసారి తెలుసుకోవాలని కుతూహలంగా ఉంది వివరిస్తారా అని ఒకరు అడిగారు అప్పుడు ఆ స్వచ్ఛంద సేవకుడు పర్యావరణ ప్రేమికుడు సహజ వనరుల సంరక్షకుడు ఇలా చెప్పాడు ఏమీ లేదు రెండే అంశాలు 1. నీరుంటేనే చెట్లు ఉంటాయి 2. చెట్లు ఉంటేనే నీరు ఉంటుంది అయితే ఆ మొక్క మరియు నీటి బిందువు లాంటి మన స్నేహం విడదీయలేనిది అని నా భావన నీరు చెట్టుతో అంటుంది నేనుంటేనే నీవు ఉంటావు అని కాదు కాదు నీవుంటేనే నేనుంటాను అని పరస్పరం ఇలా ఒకరికి ఒకరం అంటూ సంభాషించుకోటమే ఆప్యాయంగా సంస్కారవంతంగా నమస్కరించుకోవటమే ఈ ఇమేజెస్ యొక్క పరమార్థం అని మిత్రుడికి వివరించారు ఆ మిత్రులు ఎవరో తెలుసా! ఒకరికి ఒకరు నా శ్రేయోభిలాషి నా ప్రియమైన మిత్రులు పెద్దలు ప్రకాష్ జి మరి నేను మీ సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ టి సురేందర్ అని వివరిస్తూ హోళి పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

### టిటిడి ఆధ్వర్యంలో...

### శ్రీ విజయ గణపతి ఆలయంలో ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి ప్రత్యేక పూజలు



**ఎల్ బి నగర్, మార్చి25,**

తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కొత్తపేట్ అంబేద్కర్ నగర్లోనీ శ్రీ విజయ గణపతి దేవాలయంలో శ్రీ పాల్గుణ శుద్ధ పౌర్ణమి సందర్భంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతమును ఘనంగా నిర్వహించడం జరిగింది ఆలయ ప్రధాన అర్చకులు యాజ్ఞాచార్య బిరుదాంకితులు శ్రీమాన్ శ్రీ గట్టు తెన్న రంగాచార్యులు వారి సహచర బృందం సమక్షంలో సత్యనారాయణ స్వామి వ్రతం ఘనంగా నిర్వహించడం జరిగింది విశ్వక్సేనారాధన గణపతి పూజ నవగ్రహ పూజ గౌరీ పూజ గోవింద నామార్చన నారికేళ్ళ కలశ పూజ కంకణ ధారణ అనంతరం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత కథ సంపూర్ణం దూప దీప నైవేద్య సమర్పణ మంగళ నీరాజనం దీపారాధన అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ తదితర క్రతులను అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ హరినాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టిటిడి హిందూ ధర్మ ప్రచార మండలి సభ్యులు టి సురేందర్ తదితరులు పాల్గొన్నారు

## నిరుద్యోగుల గొంతుక ఎంపీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి



**బాలానగర్ మార్చి 25 :** నిరుద్యోగుల గొంతుక కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి అని బాలనగర్ మండల్‌యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాకేశ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు తీసుకెళ్లాలని కోరారు. ఎమ్మెల్యేగా ఉన్నా సమయంలో వంశీచందర్ రెడ్డి నిరుద్యోగుల కోసం ఎలాగైతే తన గలం వినిపించాడో ఈరోజు కూడా ఎంపీగా గెలిపించి ఢిల్లీకి పంపిస్తే మన పాలమూరు అభివృద్ధి కోసం కూడా ఢిల్లీలో తన గళం వినిపిస్తాడని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు కూడా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పి హస్తం గుర్తుకు ఓటు వేసి వంశీచంద్ రెడ్డిని ఢిల్లీకి పంపియాల్సిందిగా కోరారు.

## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక హోలీ

### బాలనగర్ లో ఘనంగా హోలీ సంబరాలు





**బాలానగర్ మార్చి 25 :** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా హోలీ పండుగను నిర్వహించడం జరుగుతుందని పలువురు నాయకులు పేర్కొన్నారు. హోలీ పండుగ బాలనగర్ మండలంలో ఘనంగా హోలీ వేడుకలు నిర్వహించారు. బోడజానంపేట గ్రామంలో గ్రామస్తులందరూ ఉత్సాహంగా హోలీ సంబరంలో పాల్గొన్నారు. మన జీవితాల్లో సంతోషాన్ని వికసించే వసంత రుతువుకు స్వాగతం పలుకుతూ.. రంగుల హోలీ అందరికీ ఆనందాన్ని పంచాలని పలువురు ఆశించారు.

## వ్యర్థాలను రోడ్ల పై వేస్తే కఠిన చర్యలు తప్పవు

### మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి



**కోరుట్ల మార్చి 25 :**

మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసే వాహనాలు కలిగిన వారికి మీటింగ్ లు నిర్వహించి సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను తప్పనిసరి గా ఎఫ్ ఎస్ టి పి నందు వేయాలని తెలపడం జరిగింది. కానీ ఈ నిబంధనలను ఉల్లంఘించి నాగయ్య సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ సెప్టిక్ ట్యాంకు వ్యర్థాలను కోరుట్ల శివారులోని కల్లూరు రోడ్ లో వేయడం జరిగింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ అధికారులు అక్కడకు వెళ్లి 5000 జరిమానా విధించి నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలపడం జరిగింది. దీనిని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసే వాహనాలు కలిగిన వారు తప్పనిసరిగా మున్సిపల్ లైసెన్స్ తీసుకోవాలని మరియు వారు సేకరించిన సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను యేసుకోనీ గుట్ట నందు గల ఎఫ్ ఎస్ టి పి నందు మాత్రమే వేయలని బహిరంగ ప్రదేశాలలో వేసినట్లయితే భారీ జరిమానాలు విధించడం తో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గాజనంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జె.రమేష్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా వేంకటేశ్వరుని కల్యాణం

**ఎటపాక: మార్చి 25 :** అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణం వైభవంగా జరిగింది.మండల పరిధిలోని వెంకటరెడ్డి పేట,గుండాల కాలనీ గ్రామాల్లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలలో సోమవారం అంగరంగ వైభవంగా అలివేలు మంగ,పద్మ సమేత శ్రీ వెంకటేశ్వర కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.శ్రీనివాసుని కల్యాణాన్ని కనులారా చూసి భక్తులు పరవశించి పోయారు.ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.మధ్యాహ్నం 2 గంటలకు ఆలయం నుంచి, అలివేలు మంగ,పద్మ సమేత వెంకటేశ్వర స్వామి వారిని పల్లకిలో ప్రత్యేకంగా కల్యాణ మండపానికి తీసుకొచ్చారు. రక్షణ కంకణం,యావోనిత దారం,చేసి బెల్లం,పెరుగు,తేనె కలిపిన నైవేద్యంతో మధుపర్కం కార్యక్రమం నిర్వహించారు.కల్యాణంలో ముఖ్య ఘటమైన అలివేలు మంగ,పద్మావతి వెంకటేశ్వర స్వామి వారికి జీలకర్ర,బెల్లం పెట్టి అనంతరం మాంగళ్య ధారణజరిపించారు.నూతన వధువరులకు



భక్తులు కట్న కానుకలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.కల్యాణ వేడుకను ప్రధాన అర్చకులు గొట్టపుల్ల శ్రీనివాసా చార్యులు ఆధ్వర్యంలో బృందం నిర్వహించారు. భక్తుల కొరకు వెంకటరెడ్డి పేట వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద భద్రాచలం కూరగాయల మార్కెట్ ఆర్ కే బృందం వారు వెంకట రెడ్డి పేట లో గుండాల కాలనీ ఆలయం వద్ద ఏసుపాక వెంకటేశ్వర్లు,కుటుంబ సభ్యులు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కల్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.వెంకటేశ్వర స్వామి ఆలయాల వద్ద ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగ కుండాఎటపాక ఎస్సై పార్థ సారథి ఆధ్వర్యంలో బారి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాదిరెడ్డి క్రిష్ణ బాబు,మాదిరెడ్డి మధు గణేష్, మాదిరెడ్డి సాయి బాబు,శ్రీనివాస్, రాంబాబు గ

## జగిత్యాల జిల్లా ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పేట భాస్కర్ కు ఘన సన్మానం



**కోరుట్ల మార్చి 25:** ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రిసెర్చ్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అవార్డ్ పొందిన సామాజిక ఉద్యమనేత తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ ను జగిత్యాల ప్రజాసంఘాల జేఏసీ నాయకులు అభినందిస్తూ ఘనంగా సన్మానించారు.

సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రం లోని జేఏసీ కార్యాలయంలో భారత్ బచావో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జయసింగ్ రాథోడ్,ప్రజాసంఘాల జేఏసీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి ఆద్వర్యంలో జిల్లా నాయకులతో కలిసి పేట భాస్కర్ ను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేట భాస్కర్ విద్యార్థి దశ నుండే బడుగు బలహీవర్గాల పక్షాన నిలబడడం అది ఇప్పటివరకు కొనసాగించడం భాస్కర్ చిత్తశుద్ధికి నిదర్శనమని కొనియాడుతూ డాక్టరేట్ అవార్డ్ రావడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి, నాయకులు చెన్న విశ్వనాథం, పడాల జలందర్రెడ్డి,పిట్టల నారాయణ, ఎస్ రాజయ్య,చిర్ర చందు,శనిగారపు రాజేస్,జాగర్ల రాజయ్య,కల్లేడ రాజరెడ్డి, చిట్యాల అన్వేష్,సునీల్ ,గంగారాంలతో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## తాగిన మైకంలో స్నేహితుడి హత్య



**కూకట్ పల్లి మార్చి 25,** తాగిన మైకంలో విచక్షణ కోల్పోయి స్నేహితుడినే అత్యంత కిరాతకంగా కత్తితో పొడిచి హత్య చేసిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరదిలో జరిగింది. బాలానగర్ సీఐ నవీన్ కుమార్ కథనం ప్రకారం సుమిత్ర నగర్ నివసితుడు ప్రణీత్ తేజ(20) ఆదివారం హత్యకు గురైయ్యాడు, ఈ సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరదిలో ఏపీహెచ్బి కాలనీలోని బస్ పార్కింగ్ యార్డులో చోటుచేసుకుంది.ఇద్దరు స్నేహితులు తేజ, సమీర్ కలిసి మందు తాగారు, ఆ మత్తులో ఇద్దరు స్నేహితులు మధ్య వివాదం మొదలైంది, అది చిలికిచిలికి గాలివానగా మారింది. దీంతో ప్రణీత్ తేజను తోటి స్నేహితుడు సమీర్ సైయాద్ అన్వార్(20) కత్తితో పొడిచి చంపాడు. సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, క్లూస్ టీం సహకారంతో ఆధారాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. గతంలోనూ ఇద్దరిపై పోలీస్ కేసులు ఉన్నాయని సీఐ నవీన్ కుమార్ వివరించారు. తాగిన మైకంలో విచక్షణ కోల్పోయి ప్రణీతేజాను సమీర్ హత్య చేసినట్టు సిఐ వెల్లడించారు. బాలానగర్ పోలీసుల కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పబ్జీ గేమ్ తో పిల్లల భవిష్యత్తు అంధకారం: అనిల్ స్టీవెన్

**కుత్బుల్లాపూర్ మార్చి 25,** సురారం 129 డివిజన్ పరిధిలో పిల్లలు, విద్యార్థులు పబ్జి గేమ్ ఆడటంతో చిన్న పిల్లల భవిష్యత్తు పాడవుతుందని, అంధకారంగా మిగిలిపోతుందని మిషన్ ఫర్ సోషల్ జస్టిస్ చైర్మన్ అనిల్ స్టీవెన్ పేర్కొన్నారు. సూరారం డివిజన్ పరిధి టిఎస్ఐఐసి కాలనీ మిషన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ... 2018 అక్టోబర్ నెలలో ఢిల్లీలోని 19 ఏళ్ల యువకుడు తన తల్లిని సోదరులను పబ్జి గేమ్ ఆడుతూ బానిసగా మారి చంపాడని గుర్తుచేశారు. ఇదే ముసుగులో బ్యాటిల్ గ్రౌండ్ మొబైల్ ఇండియాకి చెందిన వీడియో గేమ్ యాప్ ని నిలిపివేయాలని అభ్యర్థిస్తూ తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. అందుకు సంబంధించిన మొబైల్ ఆట లన్నిటిని తొలగించాలని కోర్టును ఆశ్రయించినట్లు వివరించారు. అందుకు మా సంస్థ ద్వారా ఫీల్( ఫీల్ నంబర్ 102) వేసినట్లు ఆయన తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పబ్జీ గేమ్ రూపంలో నడిపిస్తున్న బ్యాటిల్ గ్రౌండ్ మొబైల్ ఇండియా పూర్తిస్థాయిలో రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చిన్న పిల్లల జీవితాలతో ఆడుకోకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తల్లిదండ్రులు కోరారు. ఈఆన్లైన్ ఆటకు బానిసలైన పిల్లల బాల్యం కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. పబ్జీ ఆటను ప్రభుత్వం నిషేధించే వరకు కలిసి పని చేద్దాం, ప్రజలందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. పిల్లల భవిష్యత్తును కాపాడే దిశగా మిషన్ ఫర్ సోషల్ జస్టిస్ పని చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మాసంస్థ పని చేసేందుకు స్వచ్ఛందంగా 9959065999 నెంబర్ కు ఒక మిస్డ్ కాల్ ఇస్తే చాలు మనందరం కలిసి ఈఆటను నిషేధించే వరకు పోరాడతామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మిషన్ ఫర్ సోషల్ జస్టిస్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పోపా ఆధ్వర్యంలో హోలీ వేడుకలు

**కోరుట్ల మార్చి 25 :** కోరుట్ల పట్టణ పద్మశాలి సంఘ భవనంలో పట్టణ పో పా ఆధ్వర్యంలో హోలీ వేడుకలను నిర్వహించారు. ఇట్టి హోలీ వేడుకలకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు న్యాచురల్ కలర్ లతో హోలీ వేడుకలను నిర్వహించుకున్నారు అనంతరం జువ్వాడి నర్సింగరావు కోరుట్ల నియోజకవర్గ




ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ హోలీ వేడుకల్లో జువ్వాడి నర్సింగరావు తో పాటు పోప నాయకులు అందె శివప్రసాద్ నరేష్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం ఆడెపు మధు పద్మశాలి సంక్షేమ సంఘం నేతలు రుద్ర శ్రీనివాస్ జక్కుల ప్రసాద్ ముల్క ప్రసాద్ దండవేని వెంకట్ చిలువేరి విజయ్ ఎంబెరి సత్యనారాయణ వాసం అజయ్ మార్గం ప్రతాప్ రెడ్డి పసుల కృష్ణప్రసాద్ తెడ్డు విజయ్ పలువురు పద్మశాలి సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హెలీ పండుగ వేడుకలు



**కోటగిరి / పోతంగల్ మార్చి 25**

ఉమ్మడి మండలలోని గ్రామాలలో హెూలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామాలలోని ప్రతి ఒక్కరు చిన్న పెద్ద, ధనిక పేద తారతమ్యాలు లేకుండా ఆనందోత్సాహాలతో రంగులు చల్లుకుంటూ హెూలీ పండుగను జరుపుకున్నారు. పండుగ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు మాట్లాడుతూ ఇలాంటి పండగలు అందరూ కలిసి ఉండే విధంగా ఐక్యతను చాటుతాయని పేర్కొన్నారు. అన్ని రంగులతో జరుపుకునే ఈ పండుగ ఎంతో కలర్ ఫుల్ గా అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు కలిగిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెల్ల రవి, కప్ప సంతోష్, శివచరణ్ పటేల్, శ్రీకాంత్, అరుణ్ గౌడ్, విట్టల్, గగన్, శ్యామ్, పుప్పాల శంకర్, భూపెందర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యుల మధ్య హెూలీ పండుగ జరుపుకున్న బీసీ నేత తెల్ల హరికృష్ణ



**కూకట్ పల్లి మార్చ్ 25,**

హెూలీ పండుగ సందర్భంగా మేడ్చల్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు, బీసీ సమాజ్ జర్నలిస్టు ఫోరం సభ్యులు తెల్ల హరికృష్ణ కూకట్ పల్లి మాధవరం కాలనీ లోని తన నివాసం వద్ద కుటుంబ సభ్యుల మధ్య హెూలీ పండుగ జరుపుకున్నారు, ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ పండగంటేనే ఆనందం. అందులో రంగుల పండగంటే మరి ఆనందం. ప్రతి ఒక్కరి జీవితం రంగుల మయం కావాలని, ప్రతి ఇంట సంతోషాలు నిండాలని, మనసారా కోరుకుంటూ అందరికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కార్యకర్తలకు పార్టీలో ఎప్పుడు తగిన గుర్తింపు గౌరవం



**కూకట్ పల్లి మార్చి 25,**

కార్యకర్తలకు పార్టీలో ఎప్పుడు తగిన గుర్తింపు గౌరవం ఉంటుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. పార్టీకి చెందిన సీనియర్ కార్యకర్త మహమ్మద్ షరీఫ్ నాలుగు సంవత్సరాల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ తో తీవ్ర అనారోగ్యం పాలయ్యారు దీంతో అతనికి



అత్యవసర చికిత్స అవసరమైన నేపథ్యంలో రమేష్ గతంలోనే లక్ష రూపాయలకు లెటర్ ఆఫ్ క్రెడిట్ ఇప్పించారు. షరీఫ్ ఆరోగ్యం కొంతమేర మెరుగు కావడంతో ప్రస్తుతం బోరబండ అల్లాపూర్ లోని తన నివాసంలో ఉంటున్నారు. అయితే షరీఫ్ ఆరోగ్యం విషయమై సమాచారం తెలుసుకున్న రమేష్ మరోసారి అనగా సోమవారం అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు ప్రస్తుత షరీఫ్ ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ల సూచన మేరకు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. షరీఫ్ ఆరోగ్య పరిస్థితిని అవసరమైతే పార్టీ దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన మేరకు సహాయం అందిస్తామని ఈ సందర్భంగా బండి రమేష్ పేర్కొన్నారు.

## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి లలితా నగరేశ్వర దేవాలయం ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమం



**శేరిలింగంపల్లి మార్చి 26,**

హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి లలితా నగరేశ్వర దేవాలయం ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు చేసిన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేరిలింగంపల్లి నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రవి కుమార్ నాయి,సురేష్ గౌడ్,ప్రవీణ్ కుమార్,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ గుప్త,హెూప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండా విజయ్,కోటేశ్వరరావు,కృష్ణ,శ్రీను,రాజు తదితరులు పాల్గొన్నారు.

# మంజీర మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు

**శేరిలింగంపల్లి మార్చి 25,**

హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని బి.హెచ్.ఈ.ఎల్ ప్రధాన గేట్ నుండి కల్వరి టెంపుల్ వద్ద గల రిజర్వాయర్ వరకు) మంజీర రోడ్డు లో రూ. 40 కోట్ల రూపాయల అంచనా వ్యయం తో 7 కె.ఎం మేర నూతనంగా చేపడుతున్న మంజీర మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ మంజీర మంచి నీటి పైప్ లైన్ నిర్మాణము పనులలో వేగం పెంచాలని, పనుల విషయంలో జాప్యం లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలి అని, మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పై పలు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగినది. అదేవిధంగా మంజీర రోడ్డు లో పాత పైప్ లైన్ 1960 లో వేయడం వలన పాతది అయిపోయి లీకేజీ లు ఏర్పడి నీటి వృధా అవుతుంది అని, లీకేజీ వలన రోడ్లు దెబ్బతినడం వలన చుట్టుపక్కల కాలనీ వాసులు





తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని , ఈ సమస్యను కేసీఆర్ దృష్టికి, కేటీఆర్ దృష్టికి తీసుకుపోవడం జరిగినది అని, అప్పట్లో అసెంబ్లీ లో వారి దృష్టికి తీసుకువెల్లగా వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయడం జరిగినది అని నేడు పనులు చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని , ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరనుంది అని , లీకేజీల కు ఇక చెల్లు అని, ఇక్కడి ప్రాంత ప్రజలకు ఎంతో ఉపశమనం లభించింది అని , స్వచ్ఛమైన త్రాగు నీరు అందించడమే లక్ష్యం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరినది అని,సోమవారం శుభదినం అని మంచి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటింటికి స్వచ్ఛమైన మంచి నీరు అందించడమే ద్యేయం అని, అసంపూర్తిగా మిగిలిపోయిన మంచి నీటి పైప్ లైన్ నిర్మాణ పనులు ప్రారంభించుకోవడం ద్వారా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే గాంధీ కి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేయడం జరిగినది ,ఎన్నో సంవత్సరాల నుండి నెలకొన్న సమస్య నేటి తో తీరునని కాలనీ వాసుల కోరిక మేరకు పాత మంచి నీటి పైప్ లైన్ స్థానంలో కొత్త పైప్ లైన్ వేయటం జరిగినదిఅని,ఎన్నో ఏండ్ల కలుషిత నీటి సమస్యనుండి నేటి తో విముక్తి లభించింది అని ఇకనుండి సురక్షిత మంచినీరు ఇవ్వడం జరుగుతుందని చుట్టూ పక్కల కాలనీ వాసుల సమస్య నేటి నుడి తీరనుందని ఎమ్మెల్యే చెప్పటం జరిగినది.

# బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో తనపై అక్రమ కేసు

**- పోలీస్ స్టేషన్ లలో నిర్బంధించి చిత్రహింసలకు గురిచేశారు.**

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బంధువు పేరా అక్రమ రిజిస్ట్రేషన్.**

**- 50 లక్షలు డిమాండ్ చేసి వసూలు చేశారు.**

**- టాస్క్ ఫోర్స్ డిసిపి రాధా కిషన్ రావు, సిటీ సిసిఎస్ ఎసిపి ఉమామహేశ్వరరావు లపై సీఎం రేవంత్ రెడ్డికి వడ్డేవల్లి శరన్ చౌదరి ఫిర్యాదు.**

**- ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసులో రాధా కిషన్ రావు పై కేసు నమోదు.**

**- న్యాయపోరాటం చేస్తానంటున్న వడ్డేవల్లి శరన్ చౌదరి.**

**కూకట్పల్లి మార్చ్ 25,** బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో టాస్క్ ఫోర్స్ డిసిపి, సిసిఎస్ ఎసిపిలు వేధించారని సీఎం రేవంత్ రెడ్డికి వడ్డేవల్లి శరన్ చౌదరి ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు తనను అక్రమంగా నిర్భంధించి అప్పటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బంధువు విజయ్ పేర ఇల్లు రిజిస్ట్రేషన్ చేయించారని, మరో 50 లక్షల నగదును తీసుకున్నారంటూ బంజారాహిల్స్ లో ఉండే వ్యాపారి శరన్ చౌదరి సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. 2023, ఆగస్ట్ 21న తాను కార్యాలయానికి వెళుతుండగా సివిల్ దుస్తుల్లో వచ్చి అడ్డుకున్న కొందరు తాము పోలీసులమని చెప్పి సీసీఎస్ కు తీసుకెళ్లారు. సిసిఎస్ ఏసీపి ఉమా మహేశ్వర్ రావు తాను



పలువురి నుంచి అక్రమంగా డిపాజిట్ లు సేకరించినట్లు కేసు నమోదుచేసి బెదిరించారు.
అప్పటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, డీసీపీ రాధా కిషన్ రావు సూచనల మేరకు తనను పోలీస్ స్టేషన్ లో నిర్భంధించి కొట్టారని సీఎం రేవంత్ రెడ్డికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. బలవంతంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బంధువు విజయ్ పేరు మీద ఇల్లును రిజిస్ట్రేషన్ చేయించినట్టు తెలిపారు. రెండు రోజులపాటు అక్రమంగా నిర్భంధించి తన కుటుంబ సభ్యులను 50 లక్షలు ఇవ్వాలని బెదిరించి తన స్నేహితుడు 50 ఇచ్చిన తర్వాత వదిలి పెట్టినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై తాను హైకోర్టులో రిట్ పిటిషన్ వెయ్యగా ఏసీపీ ఉమా మహేశ్వర్ రావు పోలీసులను తన వద్దకు పంపి బెదిరించి పిటిషన్ ను ఉపసంహరించుకునేలా చేశారని ఫిర్యాదులో సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించారు. దీనిపై పూర్తి విచారణ జరిపించి న్యాయం చెయ్యాలని సీఎంను కోరారు. బాధిత వడ్డేవల్లి శరన్ చౌదరి మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వానికి ఆకర్షితుడినై తాను భారతీయ జనతా పార్టీలో చేరి పార్టీ ప్రతిష్ట కోసం కృషి చేస్తున్న తనను బిఆర్ఎస్ ప్రభుత్వం టార్గెట్ చేసి తనకు సంబంధం లేని కేసులో ఇరికించి వేధించారని పేర్కొన్నారు. అవినీతి అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న విచారణలు హర్షించదగ్గ పరిణామం అని అన్నారు. భవిష్యత్తులో తాను సైతం తనను టార్గెట్ చేసి, అన్యాయంగా ఇబ్బంది పెట్టిన అధికారులపై న్యాయపోరాటం చేస్తానని స్పష్టం చేశారు.

## అభిమాన నాయకుడి చెంత అంబరాన్నంటిన "హెూలీ సంబరాలు"





**కుత్బుల్లాపూర్:** హెూలీ పండుగను పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే గారి నివాస కార్యాలయం వద్ద హెూలీ సంబురాలు అంబ రాన్నంటాయి. నియోజక వర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, సంక్షేమ సంఘాల సభ్యులు, కుల సంఘాల నాయకులు, కార్మిక, కర్షక సంఘాల నాయకులు ఎమ్మెల్యే కేపి. వివేకానంద గారిని కలిసి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద గారు మాట్లాడుతూ మానవ జీవితంలోని సుఖ,దుఃఖాలు, మంచి, చెడు వంటి లక్షణాలు సప్తవర్ణాలకు ప్రతీక అన్నారు. ప్రజలంతా సంతోషంగా జీవించాలన్నారు.

## సంక్షేమ నేత, కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాతకు శుభకార్యాలకై ఆహ్వానాలు, వినతులు



**కుత్బుల్లాపూర్ మార్చి 26,** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు సంక్షేమ సంఘాల సభ్యులు ప్రజలు హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ని కలిసి పలు శుభకార్యాలకు ఆహ్వానించగా మరికొందరు కాలనీలలో నెలకొని ఉన్న సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఫోన్ లో అధికారులతో మాట్లాడుతూ పెండింగ్ పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# కామదహనంపై తమిళుల వింత ఆచారం

### మధురలో ప్రత్యేక పూజలు

**చెన్నై,మార్చి28:** మనిషిని మహనీయుడిగా మార్చే 'కామ దహనం' మహత్తరశక్తి మనస్సుకు ఉంటుంది,ఆ మనస్సుని అధీనంలో పెట్టుకోవడం కేవలం మనిషికే ఉంటుంది'.మనిషిమనస్సును,శరీరాన్ని ఆధీనంలో పెట్టుకో గలిగిన వారు మనుషులలో మహనీయులౌతారు. ఫాల్గుణ శుద్ధ పూర్ణిమను దక్షిణాదిలో
'కామ దహనం' అనీ, మన తెలుగువాళ్లు 'కాముని పున్నమ' అనీ అంటారు. తమిళులు 'కామన పండక్కయ్' అంటారు. అలాగే, 'పంగుని ఉత్తిరమ్' అని కూడా పిలుస్తారు. వాళ్లు అలా పిలవడం వెనుక ఒక కారణం ఉంది. ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ నాడు చంద్రుడు ఉత్తర ఫల్గుణీ నక్షత్రంలో ఉంటాడు. తమిళంలో ఫల్గుణి కాస్తా 'పంగుని' అయింది. ఉత్తరంలో ఏమో 'ఉత్తిరమ్' అయింది. అలా అక్కడ ఈ పండుగను 'పంగుని ఉత్తిరమ్' అని పిలుస్తారు. వివాహిత స్త్రీలు తమ కుటుంబ సుఖసంతోషాల కోసం, పున్నమి చంద్రుణ్ణి ('రాకా' అంటారు) ఆరాధించడం ఈ పండుగకు మూలం.. ఏటా ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ నాడు 'హోళీ'. ఈ పండుగ ఉత్తరాదిలో ఎక్కువ అని చాలామంది అనుకుంటూ ఉంటారు. కానీ, మన తమిళనాడులోని మధురైకీ, హోలీకీ కూడా సంబంధం ఉంది. ఎలాగంటే, మధుర మీనాక్షీ దేవి తపస్సు చేసి, సుందరేశ్వర స్వామిని ఈ ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ నాడే వివాహం చేసుకుందట. అందుకే, ఆ రోజున తమిళనాట దేవాలయాల్లో 'కల్యాణవ్రతం' చేస్తారు. అలాగే.. చెన్నై సమీపంలోని కంచి (కాంజీవరం) పుణ్యక్షేత్రంలో ఫాల్గుణ పూర్ణిమా ఉత్సవం జరుపుతారు. కంచిలో శివుడి పేరు ఏకామ్రనాథుడు. అక్కడ శివుడి అనుగ్రహం కోసం పార్వతీదేవి మామిడిచెట్టు (ఆమ్ర వృక్షం) కింద కూర్చొని తపస్సు చేసిందట. చివరకు శివుడు ప్రసన్నుడయ్యాడని ప్రతీతి. అందుకే ఉత్సవం. ఆ పూర్ణిమ మరునాడైన ఫాల్గుణ కృష్ణ పాడ్యమి నాడు ఆమ్ర పుష్ప భక్షణం (మామిడిపూత తినడం) ఒక ఆచారం. దీని గురించి ధర్మశాస్త్ర గ్రంథం 'స్మృతి కౌస్తుభం' ప్రస్తావించింది.

# మహాకాళేశ్వర్ ఆలయంలో అగ్నిప్రమాదం

**భోపాల్,మార్చి25(:** మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినీ మహాకాళేశ్వరుడి ఆలయంలో అగ్నిప్రమాదం జరిగింది. హోలీ సందర్భంగా మహాకాళేశ్వరుడికి భస్మ హారతి ఇస్తుండగా ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. దీంతో ఐదుగురు పూజారులతోపాటు మరో ఎనిమిది మంది భక్కులు తీవ్రంగా గాయపడ్డారు. అక్కడున్నవారు వెంటనే వారిని స్థానిక దవాఖానకు తరలించారు. సోమవారం ఉదయం భస్మ హారతి సమయంలో మహాకాల్‌కి గులాల్ సమర్పిస్తున్నప్పుడు ధూలెండి కారణంగా అకస్మాత్తుగా మంటలు అంటుకున్నాయని ఓ పూజారి చెప్పారు. గాయపడినవారు దవాఖానలో చికిత్స పొందుతు న్నారని అధికారులు చెప్పారు. కాగా, ఘటనపై మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ స్పందించారు. భస్మహారతి సమయంలో అనుకోకుండా ప్రమాదం జరిగిందని చెప్పారు. ఎప్పటికప్పుడు తాను అధికారుల నుంచి సమాచారం తెలుసుకుంటున్నాని తెలిపారు. ప్రస్తుతం అంతా అదుపులోనే ఉందని వెల్లడించారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాని ట్వీట్ చేశారు.
ఆలయంలో అగ్నిప్రమాద ఘటన విషయమై సీఎం మోహన్ యాదవ్‌తో మాట్లాడానని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. గాయపడినవారికి చికిత్స అందించడానికి స్థానిక అధికారులు సహాయం చేస్తున్నారని ఎక్స్ వేధికగా వెల్లడించారు.

# తానూర్ లో ఘనంగా అయ్యప్ప జన్మదిన వేడుకలు



**మార్చ్ 25 నిర్మల్** జిల్లా తానూర్ మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఆలయంలో సోమవారం అయ్యప్ప జన్మ దినోత్సవం భక్తి శ్రద్ధలతో తానూర్ అయ్యప్ప సేవాసమితి అధ్వర్యంలో నిర్వహించారు.అయ్యప్ప చిత్రపటాలకు పూలమాలతో అలంకరణ చేసి అయ్యప్ప. గణపతి.సుబ్రహ్మణ్య.ఉత్తవ మూర్తులకు ప్రత్యేక పూజలను నిర్వహించారు.పంచామృత. అభిషేకం,నిర్వహించి అర్చన, అష్టోత్తర శతనావళి పదినెట్టాంబడి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు చేసిన భజనలతో ఆ ప్రాంతం భక్తి గీతాలతో మారుమోగింది.అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సచిన్ పాఠక్, గోపాల్ స్వామి, కృష్ణమాచారి, సిద్దు,నర్సయ్య,సంతోష్,రాజు,అరవింద్,విఠల్,మహేష్,శ్రీనివాస్,గణేష్,టి. సంతోష్ లక్ష్మణ్, గంగా ప్రసాద్,శ్రీకాంత్.పండరి, అజయ్,రామన్న,నాగేష్,శ్యామ్,వెంకటేష్,గజ్జు,రాజు పటేల్,గ్రామస్తులు,అయ్యప్ప దీక్ష పరులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు

## వాడే బాలరాజు చిత్రపటానికి నివాళులు అర్పించి కట్రం స్వామి



**దమ్మపేట మార్చి 25 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం గొర్రెగుట్ట గ్రామంలో అశ్వరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కట్రం స్వామి దొరకుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన అశ్వారావుపేట నియోజిక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కట్రము స్వామి ధోర అశ్వారావుపేట నియోజిక వర్గం దమ్మపేట మండలం గొర్రెగుట్ట గ్రామం లో అశ్వారావుపేట నియోజిక వర్గ యువ రాజకీయ నాయకులు వాడే.వీరాస్వామి అన్నయ్యా కీర్తి శేషులు వాడే.బాలరాజు కొన్ని రోజుల క్రీతం అనారోగ్యం తో చనిపోయారు వారి దశదిన కర్మలకు అంధుబాటు లేనందున ఈ రోజు గొర్రెగుట్ట స్వగృహం నందు బాలరాజు చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపి,ధైర్యం చెప్పిన అశ్వారావుపేట నియోజిక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కట్రము స్వామి దోర వారి వెంటా అశ్వారావుపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నార్లపాటి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## జనతా పార్టీ ముఖ్య సమావేశం మండల అధ్యక్షులు ఇనుముల శ్రీనివాస్



**ములకలపల్లి మార్చి 25 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల కేంద్రంలో జరిగిన భరతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల అద్యక్షులు అనుముల.శ్రీనివాస్ మాట్లాడుతూ..ప్రజా సేవ చేయాలనే దృఢ సంకల్పంతో,మోదీ సంక్షేమ పదకాలకు ఆకర్షితులై ,హిందూ ధర్మ పరిరక్షణ కోసం పని చేసే వ్యక్తిగా అగ్ర నాయకత్యం గుర్తింపు పొంది,రాజకీయాల ద్వారానే ప్రజాసేవ సాధ్యమనే ఆలోచనతో వున్న వ్యక్తి వినోద్ రావు ని,మరుములన వున్నటువంటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములకలపల్లి మండలం ,తిమ్మంపేట గ్రామ నివాసి ఐన తాండ్ర.వినోద్ రావు ని గుర్తించి ఖమ్మం పార్లమెంట్ టికెట్ ఇచ్చిన భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వానికి ములకలపల్లి మండల కమిటీ తరపున హర్షం వ్యక్తం చేస్తూ, వినోద్ రావు ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేస్తుఈ కార్యక్రమములో పెండ్యాల వెంకట అప్పారావు, గొడ్ల.రాజయ్య,తోట.వెంకటేశ్వరరావు.పాలకుర్తి.ప్రసాద్.పాల్గొన్నారు.

## గజ్వేల్ లో ఘనంగా హెూలీ పండుగ సంబరాలు



**సిద్దిపేట :** జిల్లా గజ్వేల్ లో సోమవారం హెూలీ పండుగ చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ సంతోషంగా జరుపుకున్నారు హెూలీ పండుగ సంబరాల్లో పాల్గొన్న సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సీ సంతోష్, నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి, లయన్ పరమేశ్వర చారి మాట్లాడుతూ అందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు ప్రసరింపజేసే పండుగే హెూలీ పండుగ అని కుల మతాలకు అతీతంగా , చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ సంతోషంగా జరుపుకునే పండుగ హెూలీ పండుగ అని ఈ హెూలీ పండుగ అందరి జీవితాల్లో సంతోషం నింపాలని, కష్టాలు తొలగిపోయి సుఖ సంతోషాలు అష్టైశ్వర్యాలు కలగాలని కోరుకున్నారు

## వరంగల్ గౌడ సొసైటీ చైర్మన్ మండ శ్యామ్ మనవరాలతో హెూలీ సంబరాలు





**వరంగల్ అర్బన్ న్యూస్ మార్చి 25**
వరంగల్ కరీమాబాద్ లో మండ శ్యామ్ ఆధ్వర్యంలో వారి మిత్రబృందంతో కలసి హెూలీ సంబరాలు జరుపుకున్నారు ఈ హెూలీ వేడుకల్లో టవటం రాజు. ఎస్.కె సోయల్. ఈగ సతీష్. వనం రాజు. బూర వరుణ్. చింత వేణు హెూలీ సంబరాలు జరుపుకున్నారు

# బండి సంజయ్ తో బిజెపి కార్యకర్తల హెూలీ సంబరాలు

### గట్టు సాయిరాం బిజెపి నాయకులు



**జమ్మికుంట ప్రతినిధి (మార్చి 25)** హెూలీ పండుగ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ నివాసానికి వెళ్లి ఘనంగా హెూలీ సంబరాలు జరుపుకున్నటు వంటి జమ్మికుంట బిజెపి నాయకుడు గట్టు సాయిరాం ఈ యొక్క హెూలీ సంబరాలు ఎంపీ బండి సంజయ్ తో జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉంది ఒక ఎంపీ స్థానంలో ఉండి కరీంనగర్ ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా అందుబాటులో ఉండే వ్యక్తి అన్నగారు ఇలాంటి హెూలీ పండుగలు మరెన్నో జరుపుకోవాలని చెప్పేసి కరీంనగర్ పార్లమెంట్ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు

## వెంకటేశ్వరరావు పార్థివ దేహాన్ని సందర్శించిన జెడ్పిటిసి నాగమణి



**దమ్మపేట: మార్చి, 25**
అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్ తండ్రి దొడ్డ చిన్న వెంకటేశ్వరరావు అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. వారి నివాసంలో (మొద్దులగూడెం) గ్రామంలో దొడ్డ చిన్న వెంకటేశ్వరరావు పార్థివ దేహాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన ములకలపల్లి మండల సున్నం నాగమణి ఈ కార్యక్రమంలో ములకలపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ మోరంపుడి అప్పారావు తదితరులు ఉన్నారు. శ్రీ దొడ్డ చిన్న వెంకటేశ్వరరావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ , వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తున్న సున్నం నాగమణి

## జూలూరుపాడు లో ఘనంగా హెూలీ వేడుకలు



**జూలూరుపాడు మార్చి, 25:** జూలూరుపాడు మండల కేంద్రంలో హెూలీ పండుగను యువకులు, చిన్నపిల్లలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఘనంగా హెూలీ వేడుకలు జరుపుకున్నారు. రంగులతో ఆడుకుంటూ ఆనందించే ఏకైక పండుగ హెూలీ. ప్రతి సంవత్సరం పాల్గుణ శుద్ధ పౌర్ణమి నాడు హెూలీ పండుగను జరుపుకుంటారు. హెూలీ పండుగను హెూలీకా పూర్ణిమ అని కూడా అంటారు. అందరి జీవితాల్లో ఆనందం నింపడమే ఈ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని రసాయన రంగులు కాకుండా సేంద్రియ రంగులతోనే హెూలీ వేడుకలు జరుపుకున్నారు. మండలంలో తెల్లవారుజామునుంచే హెూలీ సంబరాలు మొదలయ్యాయి యువకులు మొత్తం ఆటపాటలతో రంగుల హరివిల్లులో స్నేహితులతో, కుటుంబాలతో కలిసి ఈ పండుగను ఘనంగా జరుపుకున్నారు.

## సతి సమేతంతో కొమరవెల్లి మల్లికార్జున స్వామి దర్శించుకున్న పొన్నం ప్రభాకర్



**సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన వంటి శ్రీ మల్లికార్జున స్వామి క్షేత్రంలో సతి సమేతంతోని వచ్చి శ్రీ కొమరవెల్లి మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు బోనము పట్నము వేసి మొక్కు చెల్లించుకున్న బీసీ సంక్షేమశాఖ మంత్రి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తాను ఎలక్షన్లు కాకముందు మల్లన్న స్వామికి ఆశీర్వాదం తీసుకొని నేను గెలిచిన తర్వాత మల్లికార్జున స్వామి సన్నిధికి వచ్చి బోనం పట్నం వేస్తానని మొక్కుకున్నారట గెలిచిన తర్వాత వచ్చి మల్లికార్జున స్వామి సన్నిధిలో సతి సమేతంతోని వచ్చి కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు బోనం పెట్టి పట్నం వేసి మల్లికార్జున స్వామి ఆశీర్వాదం తీసుకుని ముక్కు చెల్లించారు తాను మాట్లాడుతూ తెలంగాణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క కార్యక్రమం విజయవంతం కావాలని వర్షాలు సకాలంలో కురవాలని పాడిపంటలతో అభివృద్ధి చెందాలని అన్నారు తెలంగాణ ప్రజలంతా ఆయురారోగ్యాలతోని అష్టైశ్వర్యాలతోనే ఉండాలని అన్నారు

### హెూలీ పండుగ సందర్భంగా ప్రజలతో చిన్న పిల్లలతో కలిసి హెూలీ వేడుకలలో పాల్గొన్న 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి



**వరంగల్ తూర్పు న్యూస్ మార్చి 25**
పత్రిక విలేకరులందరికీ మరియు తూర్పు ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షల వరంగల్ తూర్పు 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి

# జుట్టులేని కొబ్బరికాయ కొట్టకూడదని చెబుతారు ఎందుకు?

## కొబ్బరి కాయ- ఆంతర్యం

దీని వెనుక ప్రత్యేకమైన కారణం ఏమైనా ఉన్నదా?
పిలకలేని కొబ్బరికాయ కొడితే దోషమా?
శ్రవణం కీర్తనం విష్ణోః స్మరణం పాదసేవనం?
అర్చనం వందనం దాస్యం సఖ్యమాత్మ నివేదనం?
అనేవి తొమ్మిది విధాలైన భక్తి మార్గాలు. దీంట్లో చివరిది ఆత్మ నివేదనం. అంటే భగవంతునికి భక్తుడు తనను తాను సమర్పించుకోవడం.
పూజ చేసిన తర్వాత కొబ్బరికాయను మన ఆత్మ స్వరూపంగా భావించి, దైవానికి నైవేద్యంగా సమర్పించాలి.
కొబ్బరికాయ మానవ శరీరానికి ప్రతీక. కాయ పైనుండే పొర.. చర్మం.



పీచు మాంసం.
దృఢంగా ఉండే చిప్ప ఎముకలు.
అందులో ఉండే కొబ్బరి మనిషిలోని ధాతువు.
కాయలోని నీళ్లు ప్రాణాధారం.
పైన ఉండే మూడు కన్నులే ఇడ, పింగళ, సుషుమ్న నాడులు.
జుట్టు అఖండమైన జ్ఞానానికీ, అహంకారానికీ ప్రతీక.
అందుకే మన శరీరాన్ని ఆత్మతో నివేదించుకుంటున్న భక్తి భావంతో కొబ్బరికాయను కొట్టి భగవంతునికి సమర్పించు కోవాలి.
ఇందులోని పరమార్థమిదే.
అందుకే పిలక లేని కొబ్బరికాయను దేవునికి కొట్టడం దోషమే అవుతుంది.
త్రిపురాసుర సంహారానికి వెళ్లే ముందు పరమశివుడు గణపతిని పూజించి, అతని కోరిక మేరకు తన తేజస్సుకు ప్రతిరూపంగా మూడు కండ్లు, జుట్టుతో తన శిరస్సులా ఉన్న కొబ్బరికాయను సృష్టించి నివేదనగా వినాయకుడికి సమర్పించాడని పురాణగాథ.



## శ్రీ కాశీ విశ్వేశ్వర అయ్యప్ప భక్త బృందం గురుస్వామి కొమ్మిని రాజేందర్ ఆధ్వర్యంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఉత్తర జన్మ నక్షత్రం మహెూత్సవ సందర్భంగా స్వామివారికి 18 రకాలతో అభిషేకాలు

**వరంగల్ : మార్చి 25** కరీమాబాదులోని శ్రీ కాశీ విశ్వేశ్వర దేవస్థానం బొమ్మలగుడి లో శ్రీ కాశీ విశ్వేశ్వర అయ్యప్ప బృందం ఆధ్వర్యంలో ముందుగా తండ్రి శివయ్యకు అభిషేకాలు చేసి తదుపరి హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి అభిషేకాలు నైవేద్యాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు గుడికి వచ్చిన భక్తులకు వితరణ చేసినారు ఈ కార్యక్రమంలో కుటీరం గురు స్వాములు కోదాటి శ్యాంసుందర్ వోగిలిశెట్టి ప్రవీణ్ కుమార్ వీరితోపాటు భక్తులు పాల్గొన్నారు

# నిలిచిన నిధులు... ఆగిన అభివృద్ధి

**- రంగనాయక సాగర్ కు పర్యాటకంగా అభివృద్ధి చెందేనా?**
**- అర్ధాంతరంగా నిలిచిన చిన్నకోడూరు రోడ్డు.... వాహన దారులు ఇబ్బందులు**
**- జిల్లాలో 185 పనులకు రూ.125 కోట్లు నిలిపివేత**
**- ముందుకు సాగని అభివృద్ధి పనులు**
**- కాంగ్రెస్ వైఖరి పై జనాగ్రహం**









**సిద్దిపేట :** సిద్ధిపేట జిల్లాపై కాంగ్రెస్ కన్నెర్ర జేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ హయాంలో అభివృద్ధిలో దూసుకుపోయిన సిద్దిపేట ప్రస్తుతం అభివృద్ధి కి ఆమడ దూరంలో నిలుస్తుంది. ఒకప్పుడూ అభివృద్ధి అంటే సిద్దిపేట... సిద్దిపేట అంటే అభివృద్ధి అనేలా ఉండేది. కానీ నేడు బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను కాంగ్రెస్ అర్ధాంతరంగా నిలిపివేసింది. దీనిపై జిల్లా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**నిలిచిన పర్యాటక అభివృద్ధి...**

రంగనాయక సాగర్ ను టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు రూ 125 కోట్లను మంజూరు చేసింది. ఈ నిధులతో రిజర్వాయర్ మధ్యలోనే కాటేజీ, రెస్టారెంట్ లు, వాటర్ షో, థిమ్ పార్క్ ఇలా దేశంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి.

**వాహన దారులు ఇబ్బందులు...**

రేణుక ఎల్లమ్మ దేవాలయం నుంచి చిన్నకొడురు వరకు డబుల్ రోడ్ పనులు నత్త నడకన సాగుతుండటంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పై కంకర పోసి ఉండటంతో వాహన దారులు స్కిడ్ అయి కింద పడుతున్నారు. దీనితో పలువురు వాహన దారులకు గాయాల పాలైన సంఘటనలు ఉన్నాయి.

**నిలిచిన మోడల్ మార్కెట్ పనులు...**

పట్టణం లోని బ్లాక్ ఆఫీస్ చౌరస్తా సమీపంలో మోడల్ మార్కెట్ ను నిర్మించేందుకు రూ.25 కోట్లు మంజూరు చేశారు. దీనితో పనులను ప్రారంభించారు. ప్రభుత్వం మారడంతో పనులు నిలిచిపోయాయి. పిల్లర్ ల స్థాయి లోనే పనులు అర్ధంతరంగా ఆగిపోయాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి పనులు పూర్తయ్యే విధంగా చూడాలనీ జిల్లా ప్రజలు కోరుతున్నారు

**185 పనులు...రూ125 కోట్లు...**

ఎన్నికలకు సంవత్సరం ముందు పలు అభివృద్ధి పనులకు ఎస్డీఎఫ్ నుంచి ఎక్కువగా నిధులు మంజూరు అయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎస్డీఎఫ్ నుంచి ఎన్ని నిధులు మంజూరయ్యాయి అనే వివరాలు కావాలని కలెక్టర్లను సీఎం అదేశించారు. ఆ మేరకు సీపీవో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఆర్అండ్బీ, ఆర్డబ్ల్యూఎస్, టీఎస్ఎంఐడీసీ శాఖల నుంచి వివరాలు ఎన్ని పనులకు టెండర్లు అయ్యాయి, పనులు ప్రారంభమయ్యాయి, అగ్రిమెంట్ దశలో ఉన్నాయి అనే వివరాలను తెప్పించారు. జిల్లాలో 185 పనులకు గాను రూ 125.15కోట్ల నిధులను ఇటీవల ప్రభుత్వం క్యాన్సల్ చేసింది. ఇందులో ఎక్కువగా రోడ్లు, కమ్యూనిటీహాల్లు, ఆడిటోరియం, ఇతర భవనాలు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై స్థానిక ప్రజలు గుర్రుమంటున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి... నిలిచిన నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

## బిల్డింగ్ పై నుండి పడి వ్యక్తి మృతి



**దుబ్బాక, మార్చి 25, :** ప్రమాదవశాత్తు బిల్డింగ్ పై నుండి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి దుబ్బాక లో చోటుచేసుకుంది. ఎస్సై గంగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ గ్రామానికి చెందిన పోతరాజు లింగం(37) అనే వ్యక్తి పట్టణంలోని బైక్ మెకానిక్ గా చేస్తున్నాడు. పట్టణంలోని గుండ్ల హరికృష్ణ ఇంట్లోని మొదటి అంతస్తులో కిరాయి ఉంటున్నాడు. బిల్డింగ్ అంచున నిలబడి చెత్తను పడవేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి తలకు తీవ్రమైన గాయాలయ్యాయి.ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతుని భార్య వేదశ్రీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలిసులు కేసు నమోదు చేసుకుని మృదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## సీనియర్ ఎంటమాలజిస్ట్ శ్రీనివాస్ మృతి

**- సంతాపం తెలిపిన తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ హెచ్ 1 యూనియన్ జిల్లా కమిటీ**



**సిద్దిపేట, మార్చి 25 :** ఫైలేరియా విభాగంలో పని చేస్తున్న సీనియర్ ఎంటమాలజిస్ట్ ఏర్వ శ్రీనివాస్ రెడ్డి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ హెచ్ 1 యూనియన్ జిల్లా అధ్య క్షులు మహ్మద్ జాకీర్ హుస్సేన్ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామవరం పీహెచ్ సీ లో సీహెచ్ఓ గా విధులు నిర్వహిస్తూనే సిద్దిపేట ఎన్వీబీడీసీ లో సీనియర్ ఎంటమాలజిస్ట్ గా డిప్యుటేషన్ పై పని చేస్తున్నారు. కాగా అతనికి ఇటీవల ఓపెన్ హార్ట్ సర్జన్ చేసుకున్నారని, సోమవారం ఉదయం అస్వస్థతకు గురి కావడంతో హైదరాబాద్ కు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ అకాల మరణం చెందడం బాధాకరమన్నారు. హెచ్ వన్ యూనియన్ ఒక మంచి వ్యక్తిని కోల్పోయిందన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ హెచ్ 1 యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గాలి రమేశ్, యూనియన్ జిల్లా కార్యదర్శి మహేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు నక్క రాములు, మహిళా సంఘం నాయకులు సామ్రాజ్యం, గాలేమ్మ, లింగం, భాస్కర్, మల్లేశం, ఆప్తాల్మిక్ ఆఫీసర్లు శ్రీనివాస్, భద్రయ్య, తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాకలో " హోలీ " సంబరాలు

**- పార్టీలకతీతంగా వేడుకల్లో పాల్గొన్న నేతలు,కార్యకర్తలు**



**దుబ్బాక, మార్చ్ 25,** నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాక తో పాటు పలు గ్రామాల్లో హోలీ సంబరాలు సోమవారం పార్టీలకతీతంగా నేతలు, మహిళలు, చిన్నారులు ఘనంగా నిర్వహించుకున్నారు. దుబ్బాక పోలీస్ స్టేషన్ లో సిఐ శ్రీనివాస్, ఎస్సై గంగరాజు, టిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు పట్టణ పురవీ ధుల్లో తిరుగుతూ హోలీ సంబరాలను నిర్వహించుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా హోలీ సంబరాలను అంగరంగ వైభవంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు తో పాటు టిఆర్ఎస్ నాయకులు భూమి రెడ్డి, యాదగిరి, గోనె మధు, భానుచందర్, కాంగ్రెస్ నాయకులు అనంతల శ్రీనివాస్, ఏసు రెడ్డి, కరాటే శ్రీకాంత్, ఆకుల భరత్, ఉషయ్యగారి రాజిరెడ్డి, బిజెపి నాయకులు బాలేష్ గౌడ్, ఎస్ ఎన్ చారి, రాజశేఖర్, నిహాల్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.











# స్టన్నింగ్ సామ్..

స్టార్ హీరోయిన్ సమంత.. ప్రస్తుతం సినిమాలకు కాస్త బ్రేక్ ఇచ్చి రెస్ట్ మోడల్ ఉంటున్న సంగతి తెలిసిందే. ఆ మధ్య వెకేషన్ ట్రిప్‌లు అంటూ ఫుల్ ఎంజాయ్ చేసిన ఈ భామ.. సోషల్ మీడియాలోనూ వాటిని షేర్ చేస్తూ ఫ్యాన్స్‌కు టచ్‌లోనే ఉంది. మధ్య మధ్యలో ఫొటోషూట్స్ కూడా చేస్తూ అభిమానులను అలరించింది. తాజాగా మరోసారి పైట పక్కకు జరిపి పింక్ కలర్ శారీలో సిట్టింగ్ పోజు ఇచ్చి ఆకట్టుకుంది. వివరాల్లోకి వెళితే.. చూపు తిప్పుకోకుండా చేసే అందం, మైమరపించే నటనతో దాదాపు పదిహేనేళ్లుగా టాలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా హవాను కొనసాగిస్తూ దూసుకుపోతోంది టాలెంటెడ్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు. గతంలో కన్నా ఆ మధ్య పుష్పతో తన స్టార్ డమ్‌ను మరింతగా పెంచుకున్న ఈ ముద్దుగుమ్మ.. వరుస పెట్టి సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేసుకుంటూ ముందుకు వెళ్తోంది. అయితే రీసెంట్‌గా మయోసైటిక్ ట్రీట్‌మెంట్ సహా కాస్త ప్రశాంతంగా ఉండేందుకు సినిమాలకు బ్రేక్ ఇచ్చింది. అయినా సోషల్ మీడియాలో యమ రచ్చ చేస్తూనే ఉంది. ఇందులో భాగంగానే తన పర్సనల్ విషయాలతో పాటు హాట్ ఫొటోషూట్స్‌ను పోస్ట్ చేస్తూ ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. అయితే ఈ మూడు నాలుగు రోజుల నుంచి వరుసగా చీరలో అందాలను ఆరబోస్తూ రోజుకో ఫొటోను పోస్ట్ చేస్తోంది. తాజాగా పింక్ కలర్ శారీలో అదిరిపోయే పిక్‌ను షేర్ చేసింది. బ్యాక్ గ్రౌండ్ కలర్ కూడా మ్యాచింగ్ అయ్యేలా పింక్ వరల్డ్‌లో కనువిందు చేసింది. సిట్టింగ్ పోజులో పైటను పక్కకు జరిపి ఎద అందాలను ఎక్స్‌పోజ్ చేసింది. కాస్త స్మైలింగ్ కూడా ఇచ్చింది. ఈ ఫొటోకు ఓ వేదాంతం కూడా రాసుకొచ్చింది. "సుతిమెత్తనైన ఈ చక్కటి ఎంబ్రాయడరీ కలిగి ఉన్న పింక్ కలర్ చీర.. మీరు కలలు కనే ధైర్యాన్ని, దాన్ని సాకారం చేసుకునే అవకాశమున్న మాయాలోకానికి మార్గం చూపుతోంది. ఆకర్షితమైన ఈ మాస్టర్ పీస్ అందాలకు దాసోహమయ్యేందుకు సిద్ధంగా ఉండండి. ఎందుకంటే ఈ చక్కటి కలల ప్రపంచంలో నక్షత్రాల వెలుతురు నడుమ మీ హృదయం ఆకాశంలో తేలిపోతుంది" అని రాసుకొచ్చింది.





# అలియా ఎందుకు నో చెబుతుంది..?

తెలుగు ఆడియన్స్ కు బాగా దగ్గరైన బాలీవుడ్ భామ అలియా భట్ ఆ సినిమాలో సీత పాత్రతో సౌత్ ఆడియన్స్ ని ఆకట్టుకుంది. ఎలాంటి పాత్ర అయినా తన మార్క్ నటనతో మెప్పిస్తూ వస్తున్న అలియా అవార్డులు రివార్డులతో కెరీర్ సక్సెస్ ఫుల్ గా కొనసాగిస్తుంది. అయితే ట్రిపుల్ ఆర్ టైం లో తెలుగు సినిమాల్లో నటించడం పట్ల తమ ఆసక్తి గురించి చెప్పిన అలియా ఆ తర్వాత ఎందుకో ఇక్కడ అవకాశాలను అందుకోలేదు. అలియా దాకా అవకాశాలు వెళ్లలేదా లేదా ఆమే వచ్చిన సినిమాలను కాదన్నదా అన్నది తెలియదు కానీ అలియా మాత్రం ఆర్.ఆర్.ఆర్ తర్వాత ఒక్క సినిమాకు కూడా వార్తల్లో రాలేదు.ఆర్.ఆర్.ఆర్ తర్వాత బ్రహ్మాస్త్ర రిలీజ్ టైం లో ప్రమోషన్స్ కోసం తెలుగులో మాట్లాడి ఇక్కడ ఆడియన్స్ ని ఆశ్చర్యపరచిన అలియా అవకాశాలు వస్తే ఇక్కడ సినిమాలు చేస్తా అన్నట్టుగానే మూమెంట్ చూపించింది. అలియా కి ఇక్కడ సినిమాలు చేయాలని ఉన్నా బాలీవుడ్ లో వరుస సినిమాలు ఆమెను ఫ్రీ టైం లేకుండా చేస్తున్నాయి. సౌత్ లో పాగా వేయాలనే పెద్ద ప్లానింగ్ తోనే రాజమౌళి దర్శకత్వంలో ఆర్.ఆర్.ఆర్ సినిమాకు సైన్ చేసిన అలియా ఆ సినిమాలో ఊహించినంత క్రేజ్ తెచ్చుకుంది.

# 'దేవర'లో జాన్వీ కపూర్ ఫస్ట్‌లుక్ విడుదల

ఎన్ టి రామారావు, కొరటాల శివ కాంబినేషన్‌లో వస్తున్న 'దేవర' సినిమా నుంచి జాన్వీకపూర్ లుక్ ఒకటి విడుదల చేశారు. ఈ సినిమాలో ఆమె తంగంగా కనిపించనుందని చెప్పారు. 'దేవర' సినిమాలో జాన్వీ కపూర్, ఎన్టీఆర్ పక్కన నటిస్తున్న సంగతి తెలిసిందే. అప్పట్లో శ్రీదేవి ఎలా కనపడేదో ఇప్పుడు ఆమె కుమార్తె అయిన జాన్వీ కపూర్ కూడా అలానే కనపడుతోందని నెటిజన్స్ అంటున్నారు. తల్లికి ఏమాత్రం తీసిపోకుండా కూతురు ఉందని అంటున్నారు. ఇందులో సైఫ్ అలీ ఖాన్ విలన్‌గా కనిపించనున్నాడు. ఈ సినిమా ఏప్రిల్ 5న మొదటి పార్టు విడుదల అవుతుందని కూడా అధికారికంగా ప్రకటించిన సంగతి కూడా తెలిసిందే. కొరటాల శివ 'దేవర' కథని ఎన్టీఆర్ కి కరెక్టుగా సరిపోయేటట్టుగా రాసుకున్నాడు అని, ఇందులో ఎన్టీఆర్ విశ్వరూపం చూడొచ్చు అని కూడా యూనిట్ సభ్యులు అంటున్నారు. ఎన్టీఆర్ ఇందులో రెండు పాత్రల్లో కనపడ నున్నాడని తెలిసిందే. ఈ సినిమా కథ ఒక పార్టులో చెప్పే వీలుకాదని, అందుకని రెండు భాగాలుగా విడుదల చేస్తున్నట్టుగా చిత్ర నిర్వాహకులు ఇదివరకే ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో పోరాట సన్నివేశాలు అదిరిపోయేట్టు వచ్చాయని, దానికి విదేశీ సాంకేతిక నిపుణులను రప్పించి చేయించారు. అనిరుద్ రవిచందర్ దీనికి సంగీతాన్ని సమకూర్చాడు. అలాగే సాబు సిరిల్ ఈ సినిమాకి ప్రొడక్షన్ డిజైనర్ గా పని చేస్తున్నాడు. ఈ సినిమాని నందమూరి కళ్యాణ్ రామ్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్ మీద నిర్మిస్తున్నారు.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com